teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 277 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 14 ఫిబ్రవరి 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## పెట్టుబడుల సాధన దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు

ఏఐ కేంద్రం ఏర్పాటును ప్రకటించిన గూగుల్

ఈ మేరకు గూగుల్, తెలంగాణ ప్రభుత్వం మధ్య ఒప్పందం



05

## ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల

# నామినేషన్ల ఉపసంహరణ

### దీంతో బరిలో 19 మంది అభ్యర్థులు



తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ముగిసింది. ఇందులో భాగంగా మొత్తం 22 మందిలో గురువారం ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో 19 మంది అభ్యర్థులు బరిలో

మిగతా 2 లో



## వ్యవసాయరంగం పురోగమిస్తేనే

# అభివృద్ధి



### వ్యవసాయోత్పత్తుల దిగబడులు తగ్గాలి

### వ్యసాయాధారిత పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలి

దేశంలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేస్తేనే అర్థికవ్యవస్థ బలోపేతం కావడంతో పాటు, దేశంలోని ప్రజలకు తిండిగింజలకు కొదవ లేకుండా పోతోంది. అలా చేయలేనంత కాలం ఈ దేశం ఆర్థికంగా పురోగమించదని నిపుణులు పదేపదే సూచిస్తున్నా..అందుకు అనుగుణంగా అడుగులు వేయడం లేదు.



న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): దేశ జనాభాకు అనుగుణంగా అవసరమైన పంటలను ప్రోత్సహిం చాల్సి ఉంది. పంటల దిగుబడులు పెంచి, విదేశ్యాల నుంచి దిగుమతులను

మిగతా 2 లో



05

## ఫిబ్రవరి 13 రామకృష్ణ మిషన్ చరిత్రలో మైలురాయి

గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వ్యాఖ్యలు





## పార్లమెంట్‌లో కొత్త ఆదాయపు పన్ను బిల్లు

ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

ఏప్రిల్ 1, 2026 నుండి అమల్లోకి రానున్న కొత్త చట్టం

02



## 2025-26 ఆర్థిక సం బడ్జెట్ రూపకల్పన

# కసరత్తులో సర్కార్

### రాష్ట్ర సచివాలయంలో అధికారులతో సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రం 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ రూపకల్పన కసరత్తులో భాగంగా డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క గురువారం డాక్టర్ బీఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో పలు ప్రభుత్వ శాఖల

మిగతా 2 లో


## కృష్ణా జలాల పంపకాల్లో రాష్ట్రానికి

# అన్యాయం జరగనివ్వం

### రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): కృష్ణా జలాల పంపకాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణకు అన్యాయం జరగనివ్వమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజల హక్కులను రక్షించేందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని తెలిపారు. కృష్ణా నదీ జలాల

మిగతా 2 లో





# పింక్ బుక్‌లో అన్నీ రాసుకుంటున్నాం

### అధికారంలోకి వచ్చాక ఎవరినీ వదలిపెట్టబోం

### కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసుల గురించి తీవ్రంగా స్పందించారు. తాము కూడా పింక్ బుక్ లో అన్నీ రాసుకుంటున్నామని అధికారంలోకి వచ్చాక ఎవరినీ వదలిపెట్టబోమని

మిగతా 2 లో





# ఫాస్ట్‌ట్యాగ్ నిబంధనల్లో మార్పులు

### ఈ మేరకు కొత్త మార్గదర్శకాలు జారీ

### ఫిబ్రవరి 17 నుంచి అమల్లోకి రానున్న నిబంధనలు

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): టోల్ గేట్ వద్ద వేచి ఉండాల్సిన సమయాన్ని తగ్గించాలనే ఉద్దేశ్యంతో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఫాస్ట్‌ట్యాగ్ ప్రవేశపెట్టింది. ఇప్పుడు తాజాగా

మిగతా 2 లో

# ఈనెల 19న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర స్థాయి సమావేశం



### ఈ మేరకు పార్టీ అధినేత కె.చంద్రశేఖర్ నిర్ణయం

### పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కె.టి.రామారావుకు ఆదేశాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 19న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించాలని

## మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై

# విచారణ వాయిదా

### తదుపరి విచారణను ఈ నెల 20కి వాయిదా వేసిన హైకోర్ట్

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై భూపాలపల్లి జిల్లా కోర్టు ఉత్తర్వులపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ

మిగతా 3 లో



## డిజిటల్ కనెక్టివిటీ పరిధిలోకి

# 93 లక్షల గృహాలు

### టీ ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యం

### ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు





హైదరాబాద్, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని 93 లక్షల గృహాలను డిజిటల్ కనెక్టివిటీ పరిధిలోకి తీసుకొస్తున్నట్టు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చెప్పారు. టీ ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించే కార్యక్రమాన్ని రాష్ట్రంలో ప్రారంభించామన్నారు. సచివాలయంలో తనను కలిసిన ప్రపంచబ్యాంకు ప్రతినిధి బృందానికి ఈ వివరాలు తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద నాలుగు గ్రామాలను ఈ బృందం సందర్శించి అనుభవాలను తనతో పంచుకుందని మంత్రి తెలిపారు. రంగారెడ్డి జిల్లా హాజిపల్లి, నారాయణ్ పేట్ జిల్లా మద్దూర్, సంగారెడ్డి జిల్లా సంగు పేట, పెద్దపల్లి జిల్లా అడవి శ్రీరాంపూర్ గ్రామాల్లో ఇంటర్నెట్ కనిక్టివిటీ వల్ల స్థానికులకు కలిగిన

మిగతా 2 లో





# తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రం

05

ఇప్పుడు అప్పుల కుప్పగా మార్చారు..

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి కీలక వ్యాఖ్యలు

# గ్రామీణ ప్రాంతాల్లో పశు సంతతి పెంచడమే లక్ష్యం

**మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ముగిసిన పశు వైద్య శిబిరం**

**ఎమ్మెల్యే ఆదేశాలతో పశు సంరక్షణ**



మహబూబ్ నగర్, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): వనపర్తి నియోజకవర్గంలోని ఎంపిక చేసిన మూడు గ్రామాలలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాలను వనపర్తి శాసనసభ్యులు గౌరవ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు గురువారం వనపర్తి మండలం పరిధిలోని పెద్దగూడెం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరైనట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఇప్పటికే వనపర్తి నియోజకవర్గంలోని ఎంపిక చేసిన మూడు గ్రామాలలో ఉచిత పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేసి రైతులకు ఉచిత మందుల తో పాటు ఉచిత చికిత్సలు నిర్వహించడం జరిగిందని అంతరించిపోతున్న పశుసంవర్ధక శాఖను బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాలలో పశు సంతతి పెంచుకోవడానికి రైతుల అవగాహన కల్పిస్తూ రైతులను ప్రోత్సహించడం జరుగుతుందని ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నారు, ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం రైతు ప్రభుత్వంగా రైతుల కోసం పరితపిస్తూ పని చేస్తుందని అన్నారు, ఈ పశువైద్య శిబిరాలు గ్రామాలలో రైతులకు ఎంతో దోహదపడుతున్నాయని పశువులు వ్యవసాయానికి వెన్ను దండుగా నిలుస్తున్నాయని అన్నారు, అలాంటి పశు సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఎంతైనా ఉందని ఎమ్మెల్యే సందర్భంగా అన్నారు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ గొప్ప కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఆయన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు, చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఒకపక్క మార్కెట్ యార్డ్ కు ధాన్యాన్ని తరలిస్తున్న రైతులకు గిట్టుబాటు ధరతోపాటు ఎలాంటి మోసాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని మార్కెట్ యార్డ్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కష్టాలు నష్టాలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు,ఈ కార్యక్రమంలో వనపర్తి పశు సమర్ధక శాఖ జెయింట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి కిరణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శారద, గోపాల్ నాయక్, శాంతన్న వివిధ గ్రామాల ప్రజలు పెద్దగూడెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆ గ్రామ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పెట్టగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు వనపర్తి నియోజకవర్గ ప్రజలకు రైతులకు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు,

# కేయూ ఓఎస్డీ నియామకంపై విద్యార్థి సంఘాల మండిపాటు

**ప్రొ. మల్లారెడ్డిని తొలగించేంత వరకు ఉద్యమం కొనసాగిస్తాం**

**బొస్క నాగరాజు, ఎస్ఎస్టీ విద్యార్థి మహాసేన**



హనుమకొండ కేయు, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): కేయూ వీసీకి ఓ.ఎస్.డీ గా నియామకం అయిన ప్రో. మల్లారెడ్డి నీ వెంటనే ఆ పదవీ నుండి తొలగించాలని కేయూ విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విద్యార్థి సంఘ నేతలు కొలకట్ల సుమన్, బోస్క నాగరాజ్ లు మాట్లాడుతూ, ప్రో. మళ్ళా రెడ్డిని ఓ.ఎస్.డీ పోస్టు నుండి తొలగించాలని గత కొన్ని రోజుల నుండి విద్యార్థి సంఘాలు నిరసనలు చేస్తున్నా కేయూ వీసీ ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని, ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికి కేయూ పదవులు కట్ట బెట్టడంలో ఆంతర్యమేమిటనీ అన్నారు. ప్రశ్నించిన విద్యార్థులపై అక్రమ కేసులు పెట్టి విద్యార్థుల బంగారు భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేసిన చరిత్ర మల్లారెడ్డిదని అదే విధంగా గత సంవత్సరం రిజిస్ట్రార్ పదవిలో ఉండి కాకతీయ యూనివర్సిటీ పరిధిలో చదువుతున్నది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద విద్యార్థులు అని తెలిసికూడా అట్టి విద్యార్థుల వద్ద అధిక ఫీజులు వసూలు చేసి, పేద విద్యార్థుల తల్లదండ్రులు రక్తాన్ని తాగిన మొండివైఖరి మల్లారెడ్డిగారిదనీ అన్నారు. రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ కార్యదర్శి గతంలో ప్రో. మల్లారెడ్డి అసోసియేట్ ప్రొఫెసర్ నియామకంపై విచారణకు ఆదేశించారని, అసోసియేట్ ప్రొఫెసర్ గా ప్రో. మల్లారెడ్డి కేయూ లో అక్రమంగా నియామకం అయ్యారని అటువంటి వారిని ఓ ఎస్ డీ గా నియమించడంపై విద్యార్థి సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. త్వరలో ప్రస్తుత ప్రిన్సిపాల్ సెక్రటరీని, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ను కలిసి కూడా ప్రో. మల్లారెడ్డి పై ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. వెంటనే ప్రో. మల్లారెడ్డి నీ తొలగించకపోతే దశల వారీగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మట్టెడ కుమార్, ఎంఎస్ఎఫ్ కాకతీయ యూనివర్సిటీ ఇన్చార్జ్ వడ్డేపల్లి మధు, లంక రాజగోపాల్ రెడ్డి , ఎస్.ఎస్.యు హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయి కుమార్ స్వేరో, మంద శ్యామ్, కంతరపల్లి కదినద్, ఎం.ఎస్.ఎఫ్ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు కుమ్మరి శ్రీనాథ్, అడ్డూరి గణేష్, శ్రీకాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై విచారణ వాయిదా

మొదటి పేజీ తరువాయి

మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ విచారణ వాయిదా పడింది. తదుపరి విచారణను ఈ నెల 20వ తేదీకి వాయిదా వేసింది. మేడిగడ్డ కుంగుబాటుకు కేసీఆర్ సహా ఇతరులు కారణం అని పేర్కొంటూ నాగవెల్లి రాజలింగమూర్తి అనే వ్యక్తి దాఖలు చేసిన రివిజన్ పిటిషన్ తో భూపాలపల్లి జిల్లా కోర్టు కేసీఆర్, హరీశ్ రావు సహా ఇతరులకు నోటీసులు జారీ చేసింది. అయితే రివిజన్ పిటిషన్ ను స్వీకరించే అధికార పరిధి భూపాలపల్లి జిల్లా కోర్టుకు లేదని దాన్ని క్వాష్ చేయాలని కోరుతూ కేసీఆర్, హరీశ్ రావులు హైకోర్టును ఆశ్రయించారు. గత విచారణ సందర్భంగా జిల్లా కోర్టు ఉత్తర్వులను సస్పెండ్ చేసిన హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్, రాజలింగమూర్తికి నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్ పై ఇవాళ హైకోర్టులో విచారణ జరిగగా కౌంటర్ దాఖలు చేసేందుకు రాజలింగమూర్తి తరపున న్యాయవాది సమయం కోరారు. ఈ నేపథ్యంలో తదుపరి విచారణ ఈ నెల 20వ తేదీకి వాయిదా వేసింది.

# క్రమం తప్పక విజలెన్స్ కమిటి సమావేశాలు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): క్రమం తప్పక విజలెన్స్ కమిటి సమావేశాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రెవిన్యూ, డిఆర్డీఓ, మహిళా వయోవృద్ధుల సంక్షేమ శాఖ, విద్యా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కెజిబివి పాఠశాలల సంక్షేమ శాఖల అధికారులు, పౌర సరఫరాల సంస్థ డిఎం, చౌక ధరల దుకాణాల అధ్యక్షుడు తదితరులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలాల్లో మధ్యాహ్న భోజన నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ఫుడ్ సేఫ్టీ కమిటీ అధికారులు మండల ప్రత్యేక అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో విద్యార్థులకు పరి శుభ్రమైననాణ్యమైన భోజనం అందేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ఏదైనా అక్రమ చర్యలు గమనించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని అందుకు భాధ్యత సంబంధిత శాఖల అధికారులదేనని ఆయన స్పష్టం చేశారు. కాటారం, భూపాలపల్లి డివిజన్లలో విజిలెన్స్ టీములు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. విజిలెన్స్ టీములు ప్రతి రెండు నెలలకు సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. రేషన్ దుకాణాల్లో నిత్యావసర వస్తువులు సరఫరాను పర్యవేక్షణ చేసేందుకు టాస్క్ ఫోర్స్ టీములు ఏర్పాటు చేయాలని, అక్రమాలకు పాల్పడిన డీలర్లపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సంక్షేమ హాస్టళ్లు, అంగన్వాడీ కేంద్రాలు, మధ్యాహ్న భోజనానికి సరఫరా చేయు బియ్యంలో నాణ్యతను పరిశీలించాలని, నాణ్యతలేని బియ్యాన్ని తిరస్కరించాలని ఆయన సూచించారు. సామాన్లు భద్రపరుచు స్టోర్ రూము, వంట శాలలు పరిశుభ్రంగా ఉంచాలని ఆయన ఆదేశించారు. బియ్యం నిల్వ చేయు స్టోర్ లో ఎలుకలు, క్రిమి కీటకాలు దరిచేరకుండా జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, డిఆర్డిఓ నరేష్, పౌర సరఫరాల సంస్థ డిఎమ్ రాములు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి చిన్నయ్య, విద్యాశాఖ అధికారి రాజేందర్, ఎస్సీ సంక్షేమ అధికారి సునీత, బీసీ సంక్షేమ అధికారి శైలజ, ఎస్టి గురుకుల పర్యవేక్షణ అధికారి జీవరత్నం, డీలర్ల సంగం ప్రెసిడెంట్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల విధులు కీలకం

**జిల్లా పంచాయతి అధికారి నారాయణ రావు**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఆర్వో, సహాయ రిటర్నింగ్ అధికారుల విధులు చాలా కీలకమని జిల్లా పంచాయతి అధికారి నారాయణ రావు తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో భూపాలపల్లి, కాటారం డివిజన్లకు సంబంధించిన రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, మాస్టర్ ట్రైనర్లచే ఆర్వోలు, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారుల యొక్క విధులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు ఆర్వో, ఏఆర్వోలు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఎన్నికల సంఘం నియమ, నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అపుడే ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించగలరని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల విధులు చాలా కీలకమని, ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్ ఆదేశాలను పాటిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసిన రోజు నుండే సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియలో సమయ పాలన పాటించాలని, నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో తప్పనిసరిగా గోడ గడియారం ఏర్పాటు చేయాలని సూచించారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి రోజు వారి రిపోర్టును పంపించాలని స్పష్టంచేశారు. వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయించాలని అవి తగిన ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియలో నిబంధనలకు అనుగుణంగా పక్కాగా వ్యవహరించాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియలో కేంద్రంలో జరిగే ప్రతి అంశాన్ని ఆర్ఓ డైరీలో వ్రాయాలని తెలిపారు. ఈ సమావేశంలో భూపాలపల్లి, కాటారం డివిజన్లకు సంబంధించిన ఆర్వోలు, సహాయ రిటర్నింగ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఆగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**పాల్గొన్న శ్రీ రామకృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి**






మంగపేట, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామంలో ఇటీవల నిరుపేదరాలైన గాందేర్ల సమ్మక్కకు చెందిన గడ్డి ఇల్లు ప్రమాదవశాత్తు కాలిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న శ్రీ రామకృష్ణ సేవా ట్రస్టు చైర్మన్, బీ ఆర్ ఎస్ ములుగు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బాడిశ నాగ రమేష్ గురువారం రోజునా వారింటికి వెళ్లి వారిని పరామర్శించి ధైర్యం చెప్పి 25 కేజీల బియ్యం, 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. తదుపరి అదేగ్రామానికి చెందిన అనంతుల రవి మాతృమూర్తి అనంతుల వనమాల ఇటీవల అనారోగ్యంతో మృతిచెందరు వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన వబులోజు నరసింహ చారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యుల్ని కలసి దశదిన కర్మల నిమిత్తం 25 కేజీల బియ్యం 1500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బాడిష నవీన్, మునిగెల మహేష్,మండల సంతోష్ గ్రామ-స్తులు బీఆర్ఎస్ గ్రామ ఆధ్యక్షులు యగ్గడి అర్జున్,బీ ఆర్ ఎస్ గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ పూజారి సతీష్,పూసల నరసింహరావు, జాడి రాంబాబు, జీముడ నాగేష్, దుర్గం నరసింహ రావు, దీగొండ బాబు, దుర్గం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఐదు రూపాయలకు భోజనం ఏర్పాటు చేయాలి

## రెస్టారెంట్లు, బార్లు ప్రారంభోత్సవాలు

## పేద ప్రజల ఆకలి తీర్చాలి



మహబూబ్ నగర్, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): రోజురోజుకు విస్తరిస్తున్న వనపర్తి జిల్లా కేంద్రం విద్యాపరంగా వైద్య పరంగా వ్యాపార పరంగా రాజకీయంగా సామాజికంగా ఎంతో అభివృద్ధి సాధించినప్పటికీ ఈ వనపర్తి నియోజకవర్గం జిల్లా కేంద్రంగా అవతరించింది, తెలంగాణ రాష్ట్రం సాధించిన టీఆర్ఎస్ ప్రభుత్వం అప్పటి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి 10 సంవత్సరాల పాటు ఈ రాష్ట్రాన్ని వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసిన కూడా వనపర్తి జిల్లా కేంద్రంలో పేద ప్రజలకు ఐదు రూపాయల భోజనం పెట్టలేకపోయారని విమర్శలు వస్తున్నాయి, గత సంవత్సరం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం లేదా ప్రజలకు అండదండగా ఉంటూ ఆ ఎన్నికల్లో వనపర్తి ఎమ్మెల్యేగా గెలుపొందిన మెగా రెడ్డి ఎంపిటిసి నుంచి మండల పరిషత్ అధ్యక్షులుగా అంచలు అంచలుగా ఎదుగుతూ వనపర్తి శాసనసభ్యుడిగా గెలుపొందడం జరిగింది, అంతా బాగున్నప్పటికీ ఈ జిల్లా కేంద్రంలో పేద ప్రజల ఆకలి తీర్చడానికి ఐదు రూపాయల భోజనం ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, వనపర్తి జిల్లా కేంద్రంలో పెద్దపెద్ద రెస్టారెంట్లు బార్ అండ్ రెస్టారెంట్లు, కార్పొరేట్ స్థాయి షాపింగ్ మాల్స్ ఏర్పాటు చేసి పేద ప్రజల డబ్బులను దోచుకోవడానికి గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం కార్పొరేట్ గద్దలకు వత్తాసు పలుకుతున్నారని విమర్శలు వస్తున్నాయి, ఎన్నికల ముందు పేద ప్రజలు గుర్తుకొస్తారు ఆ తర్వాత కార్పొరేట్ షాపింగ్ మాల్స్ గద్దలు హొటల్స్ యజమాను లు గుర్తుకొస్తున్నారని ప్రజలు పాల్గొన్నారు, వనపర్తి జిల్లా కేంద్రంలో ఎంతమంది పేద విద్యార్థులు ఆకలితో అలమటిస్తూ ఎదుగుతున్న వయసులో అనారోగ్యంతో కనుమరుగుతున్నారని అలాంటి పేద విద్యార్థుల కోసం వివిధ గ్రామాల నుంచి వనపర్తి జిల్లా కేంద్రానికి వస్తున్న ప్రజల కోసం ఎందుకు ఉచిత భోజనాన్ని ఏర్పాటు చేయలేదని కనీసం ఐదు రూపాయల భోజనం కూడా ఏర్పాటు చేయలేని దుస్థితి నెలకొన్నదని ప్రజలు అంటున్నారు, పక్కనే ఉన్న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అధికారంలో లేకపోయినా ప్రజలకు నాణ్యమైన భోజన అందిస్తున్న సంగతి వనపర్తి ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడుగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా పేరుపొందిన చిన్నారెడ్డి ఎందుకు గమనించలేకపోతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రారంభోత్సవాలలో రాజకీయ లబ్ధి కోసమే పాల్గొంటున్నారని విమర్శలు వస్తున్నాయి, వేసవికాలం సమీపిస్తున్న సందర్భంలో ప్రజలకు కనీసం త్రాగడానికి గుక్కెడు చల్లటి నీళ్లు చల్లటి అంబలి, ఐదు రూపాయలకే భోజనం ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు, ఈ కార్యక్రమం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాలలో శాసనసభ్యులు ఏర్పాటు చేయాలని మండల కేంద్రాల్లో జడ్పిటిసిలు ఎంపీపీలు గ్రామస్థాయిలో సర్పంచులు ఎంపిటిసిలు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రజల్లో చిత్తశుద్ధి నిరూపించుకోవాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు, మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేయడం మానుకొని హొటల్ షాపింగ్ మాల్స్, మెడికల్ షాప్స్, ప్రైవేట్ ఆస్పత్రులు, ప్రైవేటు పాఠశాలలు కళాశాలల ప్రారంభోత్సవాలకు స్వస్తి పలకాలని ప్రజా సమస్యల పైన దృష్టి పెట్టి ప్రజా సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు, ముఖ్యంగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని రెస్టారెంట్ బార్లు, తాగుబోతులుగా చేయడానికి ప్రారంభోత్సవాలు చేయడం మంచిది కాదని ప్రజలు అంటున్నారు, ఇప్పటికి ఎలాంటి అభివృద్ధి చేయకపోవడం ఏదో ఒక కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం పత్రికల్లో మీడియాలో నిధులు మంజూరు పేరుతో కాలయాపన చేయకుండా విధులు మంజూరు చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని వనపర్తి జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# భక్తులతో కిటకిటలాడుతున్న వనదేవతల గద్దెల ప్రాంతాలు

**ముందస్తు ప్రణాళికతో పుణ్య దర్శనాలు చేసుకుంటున్న భక్తులు... ఇప్పటికే 5 లక్షలకు పైగా భక్తులు దర్శించుకున్నట్లు అంచనా**



ములుగు జిల్లా, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): మినీ మేడారం జాతర సందర్భంగా జిల్లాలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ వన దేవతల గద్దెల ప్రాంతాలు భక్తులతో కిటికీటిలాడుతున్నాయి. గతంలో ఎన్నడు లేని విధంగా భక్తులను గద్దెల ప్రాంతాలపైకి దేవాదాయ శాఖ అధికారులు అనుమతి ఇస్తుండడంతో భక్తుల సంతోషానికి అవధులు లేకుండా పోతున్నాయి. ప్రభుత్వ సూచనలతో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ ముందస్తు ప్రణాళికతో వివిధ శాఖల అధికారులకు సూచనలు చేయడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తడం లేదు. ఈ నెల 12 నుండి మినీ మేడారం జాతరను పురస్కరించుకొని మేడారం, ఐలాపూర్, కొండాయి, మల్యాల ప్రాంతాలలోని వనదేవతల గద్దెల ప్రాంతాలలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయడంతో జాతరలో సమస్యలు లేకుండా కొనసాగుతున్నాయి. మేడారం గ్రామంలోని గద్దెల ప్రాంతంలో భక్తులు వడదెబ్బకు గురి కాకుండా చలువ పందిర్లు ఏర్పాటు చేయడంతో పాటు గద్దెల పరిసర ప్రాంతాలలో ప్రత్యేక మ్యాట్లను ఏర్పాటు చేశారు. జంపన్న వాగులో నీటి ప్రవాహం లేకున్నప్పటికీ భక్తులు పుణ్యా స్నానాలు ఆచరించడానికి ప్రత్యేక నల్లాలు ఏర్పాటు చేయడంతో పుణ్యస్నాలను ఆచరిస్తున్నారు. మహిళలు బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక గదులను ఏర్పాటు చేయడం జరిగింది. మేడారం గ్రామానికి నాలుగు దిక్కుల దాదాపు మూడు కిలోమీటర్ల వరకు నిత్యం పారిశుధ్య పనులు చేపడుతున్నడంతో ఎలాంటి దుర్వాసన వెదజల్లడం లేదు. జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేకంగా వెయ్యి మంది సిబ్బందిని నియమించి ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకున్నడంతోపాటు గద్దెల ప్రాంతాలలో తొక్కేసినలాట జరగకుండా భక్తులకు సూచనలు చేస్తున్నారు. ఈ నెల 12 న ప్రారంభమైన మినీ మేడారం జాతరలు ఈనెల 15 తో ముగాయానున్నాయి. పలు ప్రాంతాలలో జరుగుచన్న మినీ మేడారం జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఏర్పాట్లు చేయాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతేక నిధుల కేటాంపు చేశారు. మేడారం గ్రామంలో దాదాపు 5 కోట్ల 30 లక్షల రూపాయలతో పలు రకాల పనులు చేపట్టగా, ఐలాపూర్, కొండాయి, మల్యాల గ్రామాలలో లక్షల రూపాయలతో పనులను చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం మినీ మేడారం జాతర్లకు నిధులు కేటాయించడంతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ, నిధులతో చేపట్టాల్సిన పనులను పలు శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి అంచనాలను తయారుచేసి పూర్తిస్థాయిలో పనులను పూర్తి చేయించారు.






# నాకు పబ్లిసిటీతో పనిలేదు, అభివృద్ధి జరగడమే ముఖ్యం

**ఎన్నికల నాటికి నియోజకవర్గంలో ప్రతి కాలనీ అభివృద్ధి చేస్తా**

**ఐక్యత పాటిస్తు పార్టీ బలోపేతం అందరు కృషి చేయాలి**

**49వ డివిజన్ మొత్తం కలియ తిరిగిన ఎమ్మెల్యే నాయిని**





హనుమకొండ, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): ప్రజా క్షేత్రంలో ప్రజలచేత ఎన్నికైన నాకు పబ్లిసిటీతో పనిలేదని, ప్రజల అవసరాలు, అభివృద్ధి ముఖ్యమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు గురువారం రోజున నియోజకవర్గ పరోధిలోని 49వ డివిజన్ లో రెవెన్యూ కాలనీ, లోటస్ కాలనీ, ప్రకాశ్ రెడ్డి, ఇందిరమ్మ కాలనీలలో విస్తృతంగా పర్యటించారు. అన్ని కాలనీలలో నడుస్తూ నేరుగా ప్రజలతో మాట్లాడారు.డివిజన్ లో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టమాని, అత్యవసరంగా ఉన్నకాలనీలలో రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ నిర్మాణాల వీలైనంత త్వరగాతిన పనులను ప్రారంభిస్తారని తెలిపారు. స్థానికంగా ఉన్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాలను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.ప్రకాష్ రెడ్డి పేటలో స్థానిక మహిళలు విద్యుత్తు స్థంభం సమస్య ఉందని తెలుపగా అధికారుల దృష్టికి తక్షణమే తిసుకువెళ్ళమని స్థానిక నాయకులకు సూచించారు. ఇందిరమ్మ కాలానిలో గడిచిన పదేళ్లలో కేవలం కాలనీ పేరు చూసి పట్టించుకున్న నేతలు లేరని వాపోయారు. ఎమ్మెల్యే వేంటనే స్థానికంగా కావాల్సిన పనులను అంచనాలు వేసీ తీసుకురావాలని నేతలకు తెలిపారు. అనంతరం స్థానిక డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలసి సమావేశామయ్యారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం, సంక్షేమ పథకాల అమలు, ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, పార్టీ కార్యకర్తల బాగోగులు దృష్టికి తీసుకురావాలని కోరారు. దళారీ వ్యవస్థ లేకుండా నిష్పక్షపాతంగా, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా పార్టీ నాయకులు చూసుకోవాలనికోరారు. ప్రతిపక్ష పార్టీ నేతలు డివిజన్ లలో ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని సూచించారు.డివిజన్ లలో నాయకులు ఐక్యతతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగు మానస రామ్ ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు రాజమల్లారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మా రెడ్డి, బంక సంపత్ నాయకులు రఘుపల్ రెడ్డి, రాజు, కరణ్, ఎంఏ సమద్, సతీష్త,నాగరాజు దితరులు పాల్గొన్నారు.

# ఆలయ ప్రాంగణంలో తులసి మొక్కలు నాటాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ భద్రాచలం అనుబంధ ఆలయం అయిన పర్ణశాల ఆలయమును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ ప్రాంగణం మొత్తం ఔషధ మొక్కలు అయిన తులసి మొక్కలను విరివిగా నాటాలని, అందుకోసం దేవస్థానం వారు సూచించిన ప్రదేశమును పరిశీలించారు. స్థానిక పంచాయతీ అధికారుల సహకారంతో తులసి మొక్కలను వేయాలని, పర్ణశాల ఆలయం ప్రక్కన గల దారి మొత్తం షాపులతో క్రిక్కిరిసినందున ఏ విధమైన అవాంఛనీయ ఘటనలు జరగకుండా, పర్ణశాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ఏ విధమైన చర్యలు తీసుకోవాలో తగు విధమైన ప్రణాళికను తయారు చేయవలసినదిగా, ఆలయ రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా షాపులను వేరొక చోటకు మార్చు విధంగా సరైన ప్రణాళికలు సిద్ధం చేయవలసినదిగా పంచాయతీ మరియు దేవస్థానం అధికారులకు ఆదేశించారు. ఆలయం ఎదుట విప్ప పువ్వులు అమ్ముకునే వారి వద్ద ఆగి వారి నుండి వివరాలు తెలుసుకొని కొంత విప్ప పువ్వు కొనుగోలు చేసారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటుగా భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవి, దేవస్థాన ఈ ఈ , పంచాయతీ సెక్రెటరీ పర్ణశాల ఆలయ ఇన్చార్జి తదితరులు పాల్గొన్నారు

# వడదెబ్బ నివారణకు ముందస్తు ప్రచారాలు నిర్వహించాలి

**వ్యాధి నిరోధక టీకాల లక్ష్యం 100శాతం పూర్తి చేయాలి**

**ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చూడాలి**

**వైద్యధికారులకు సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): రాబోయే వేసవి కాలం దృష్యా ప్రజలు వడదెబ్బబారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రతలపై ప్రజలకు వైద్య ఆరోగ్య శాఖ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష వి పాటిల్ సూచించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ అధ్యక్షతన జిల్లా లోని అన్ని ఆరోగ్యకేంద్రాలలో పనిచేయుచున్న వైద్యధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యాధికారులు , సిబ్బంది తమ తమ పరిధిలోని ఆసుపత్రులకు, పి.హెచ్.సి లకు సకాలంలో విధులకు హాజరు కావాలని సూచించారు. పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేపించే కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేయాలని, రాబోయే వేసవి కాలంలో వచ్చే వడదెబ్బబారిన పడిన వారికి తక్షణ చికిత్సలో భాగంగా అన్ని రకాల మందులు, ఓ.ఆర్.ఎస్ అందుబాటులో ఉంచాలని సూచించారు. గర్భిణిసులను 12 వారలా లోపు ఎం.సి. హెచ్ పోర్టల్ నందు నమోదు చేయాలనీ, ఏదైనా ప్రమాదకరమైన వ్యాధులు ఉంటె గుర్తించి సకాలంలో పై స్థాయి ఆరోగ్య కేంద్రాన్ని పంపించి వైద్యం అందించాలని, మాతృ మరణాలను నియంత్రించాలి, ప్రతి ఒక్క ప్రాధమిక ఆరోగ్య కేంద్రం క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ కింద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు . ప్రభుత్వ ఆసుపత్రిలోనే సాధారణ ప్రోత్సవాలు జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు గాను అవసరమైన యంత్ర పరికరాలు, సామాగ్రి మరియు సిబ్బంది కి సంబంధించి పూర్తి నివేదికలు రేపు సాయంత్రం లోగా అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. భాస్కర్ నాయక్, డిప్యూటీ డిఎం.హెచ్.ఓ డాక్టర్ సుకృత , సీహెచ్ . ఐ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బాలాజీ. ఎం.హెచ్. ఎన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆర్పి చైతన్య , ఎన్.సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మధువరున్, మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ స్పందన, డిప్యూటీ డెమో ఎం.డి .ఫైజ్ మొహి ఉద్దిన్ పాల్గొనారు.



# రౌతు మనోహర్ ఆశయ సాధన కోసం ఉద్యమించాలి

**రౌతు మనోహర్ కు సిపిఎం నేతల ఘన నివాళులు**



పరకాల, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన రైతు మనోహర్ జీవితం నేటికీ ఆదర్శం అని, ఆయన ఆశాయ స్ఫూర్తి కోసం ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. పరకాలలోని సిపిఎం నేత రౌతు మనోహర్ నాలుగో వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటం, స్థూపానికి ఆయన సతీమణి, కుమారులు, రౌతు శ్రీరామ్, రమేష్, అజయ్, సిపిఎం జిల్లా కార్యదర్శి జీ. ప్రభాకర్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. పరకాల ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించి కార్మికులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పాటుపడడంలో మనోహర్ కృషి ఎనలేనిదని, ఎక్కడ సమస్య ఉంటే అక్కడ స్పందించే గుణం అయనదని, పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేసి సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన మనోహర్ ఆశయ స్ఫూర్తితో నేటి యువత పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. జీవనంలో ఆదర్శం మరణంలో ఆదర్శంగా నిలిచిన మనోహర్ లాంటి గొప్ప వ్యక్తి మన మధ్యలో లేకున్నా ఆయన కోరుకున్న నవ సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాజకీయాలు వ్యాపారమైన నేటి రోజుల్లో నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం ఎర్రజెండా కోసం పాటుపడిన రౌతు మనోహర్ జీవితం నేటి యువతకు ఆదర్శం అని ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడమే మనోహర్ కు నిజమైన నివాళి అని ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

రైతు మనోహర్ వర్ధంతి సందర్భంగా పరకాల ప్రభుత్వ పాఠశాలలో క్రీడోత్సవాలు నిర్వహించి వారికి బహుమతులు అందజేయడంతో పాటు విద్యార్థులకు, పరీక్ష ప్యాడ్లు, కంపాక్స్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణి, డి తిరుపతి, సీనియర్ జర్నలిస్ట్ లు దామెర రాజేందర్, కోగిల చంద్రమౌళి, మాజీ మార్కెట్ డైరెక్టర్ నక్క చిరంజీవి, హనుమకొండ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కొంగర జగన్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్, పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ పట్టణ కార్యదర్శి సాయి తేజ ప్రజా సంఘాల నాయకులు బి, సంపత్, ఆదం, కృష్ణంరాజు, సర్వేశం పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆనంద ఖని, కొత్తగూడెంలోని ఎడ్యుకేషనల్ ట్రైనింగ్ సెంటర్ నందు గ్రామపంచాయతీ ఎన్నికల స్టేజ్ 1 రిటర్నింగ్ అధికారులు మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల అధికారులందరూ శిక్షణా కార్యక్రమంలో అన్ని విషయాల పట్ల అవగాహన కల్పించుకొని, ఎటువంటి సందేహాలకు తావు లేకుండా పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించాలని సూచించారు. జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి మాట్లాడుతూ, మండల స్థాయిలో పిఓ లకు ఏపీవోలకు త్వరలోనే శిక్షణను అందిస్తామని, మండల స్థాయి అధికారులు అందరూ సంబంధిత శిక్షణను పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా పంచాయతీ ఎన్నికల ట్రైనింగ్ నోడల్ అధికారి నగిన సతీష్ కుమార్ మాట్లాడుతూ, కొత్తగూడెం డివిజన్ మరియు భద్రాచలం డివిజన్ లో ఉన్న 409 మంది రిటర్నింగ్ మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు ఈరోజు ఇక్కడ శిక్షణ జరుగుతుందని, డివిజన్ వారీగా ఏర్పాటు చేసిన వాట్సప్ గ్రూపులలో సంబంధిత ఆర్వోలు మరియు ఏ ఆర్ ఓ లు జాయిన్ అయి, గ్రూపులో వారికి వచ్చేటువంటి సందేహాలను నివృత్తి చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ లు సుధీర్ కుమార్, రమణ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఎస్.కె. సైదులు, నాగరాజశేఖర్, మాస్టర్ ట్రైనీలు సాయి కృష్ణ, శ్రీనివాసరావు, చలపతి రాజు, దుర్గ శైలజ, స్వరూప్ కుమార్, బి.వి.ఎల్ కుమార్, ఆనంద్ కుమార్ స్వామి, వరప్రసాద్ తదితరులు పాల్గొనా





# ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య



హనుమకొండ జిల్లా, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): జిల్లాలో ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 27న జరగనున్న ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ పై నోడల్ అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేయాలన్నారు. పోలింగ్ మెటీరియల్ సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్కు రెండు బాక్సును సిద్ధం చేయాలి. ప్రతి రూట్ కు రెండు బస్సులను ఉండే విధంగా చూడాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, సీసీ టీవీలు తదితర సౌకర్యాలను పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తిచేసే విధంగా నోడల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందంతో పాటు ర్యాలీలను, సభలను వీడియో చిత్రీకరణ చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉందని ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎన్నికల నిర్వహణ, నోడల్ అధికారుల విధులు, బాధ్యతలు, ఎన్నికల సంబంధించిన ఇతర అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి నోడల్ అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, ఇతర నోడల్ అధికారులతో పాటు తహసిల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆర్థిక అవగాహన

### వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన




శాయంపేట, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): శాయంపేట మండల కేంద్రంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో విద్యార్థులకు ఫైనాన్సియల్ ఎడ్యుకేషన్ అవగాహనా కార్యక్రమం విడ్స్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మారపెల్లి క్రాంతి కుమార్ కౌన్సిలర్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్య తో పాటు ఆర్థిక క్రమశిక్షణ, మరియు సైబర్ నేరాల పట్ల అవగాహనా చాలా అవసరం అని అన్నారు. అదేవిధంగా రోజురోజుకు సైబర్ వలలో ఎక్కువగా గ్రామీణ ప్రజలే పడి డబ్బులు పోగొట్టుకుంటున్నారు అని, అందుకే ఈ అవగాహనా కార్యక్రమం అని అన్నారు, ముఖ్యంగా అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ, మరియు లింకులు పంపిస్తే జాగ్రత్తగా ఉండాలని ఓటీపీ ఎవ్వరికి చెప్పవద్దు అని అన్నారు, అదేవిధంగా సైబర్ నేరగాళ్ళు ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూ, ఇంకా ఆర్టిఫిషల్ గా మోసలకు పాల్పడుతున్నారని దీనికి ఇంకా ప్రజలు అప్రమతంగా ఉండాలని తెలియజేసారు. సైబర్ వలలో పడినట్లయితే వెంటనే 1930 నెంబర్ కి ఫోన్ చేసి పిర్యాదు చేయాలని అన్నారు. అదేవిదంగా వృధా ఖర్చులు చేయకుండా పొదుపు చేసుకొని భవిషత్తు అవసరాలకోసం ప్రణాళిక చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, మరియు కౌన్సిలర్స్ విజయ్, ప్రసాద్ పాల్గొన్నారు.

## పెట్టుబడుల సాధన దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రైజింగ్ పేరుతో పెట్టుబడుల సాధన దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రయాణంలో గురువారం కీలక ముందడుగు పడింది. హైదరాబాద్ లో ఏఐ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లుగా ప్రకటించిన గూగుల్ ఇందుకు సంబంధించిన ఒప్పందాన్ని తెలంగాణ ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకుంది. టీ హబ్ లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుల సమక్షంలో గూగుల్ సంస్థ ప్రతినిధులతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. కృత్రిమ మేధ అంకుర పరిశ్రమలకు గుగూల్ తోడ్పాటునందించనుంది. వ్యవసాయం, విద్య, రవాణ రంగం, ప్రభుత్వ డిజిటల్ కార్యకలాపాలకు గూగుల్ ఏఐ కేంద్రం సహకరిస్తుందని ఆ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. ఇదే రోజున మైక్రోసాఫ్ట్‌తో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు ఎంవోయూ అగ్రిమెంట్ చేసుకుంది. దీంతో మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయి. ఇది యువతకు మరింత సాధికారత కల్పిస్తుందని సీఎం రేవంత్ సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తు ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేనని మైక్రోసాఫ్ట్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యంతో తెలంగాణ, మైక్రోసాఫ్ట్ 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ప్రవేశపెట్టడంతో పాటు గవర్నెన్స్ అండ్ పబ్లిక్ సర్వీసెస్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను ఉపయోగించనున్నట్లు ఆయన వెల్లడించారు. అంతకు ముందు డిసెంబర్ లో దేశంలోని మొట్టమొదటి గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ ని హైదరాబాద్ లో నెలకొల్పనున్న సంగతిని గూగుల్ ప్రకటించడం గమనార్హం.

## ఫిబ్రవరి 13 రామకృష్ణ మిషన్ చరిత్రలో మైలురాయి

సికింద్రాబాద్, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): 1893 ఫిబ్రవరి 13న స్వామి వివేకానంద హైదరాబాద్ పర్యటన సనాతన ధర్మం. రామకృష్ణ మిషన్ చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. స్వామి వివేకానంద నాడు హైదరాబాద్ పర్యటనలో భాగంగా సికింద్రాబాద్ మహబూబ్ కళాశాలలో బహిరంగ సభ నిర్వహించిన దినాన్ని పురస్కరించుకుని గురువారం మహబూబ్ కాలేజీలో కాలేజ్ సొసైటీ, రామకృష్ణ మఠం సంయుక్తంగా యూత్ కన్వెన్షన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అమెరికాలోని చికాగోలో జరిగిన విశ్వమత సభలో స్వామి వివేకానంద ప్రసంగానికి మహబూబ్ కాలేజ్ లో చేసిన ప్రసంగం నాంది అని అన్నారు. చికాగో ప్రసంగంలో పురాణాలు, అనుష్టాన వేదాంతం గురించి స్వామి వివేకానంద చెప్పారని అన్నారు. ఇనుప కండలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం కలిగిన యువత భారత్ను విశ్వ గురువుగా చేయగలరని గవర్నర్ ధీమా వ్యక్తం చేశారు. యువత, స్వామి వివేకానంద సైనికులుగా మారి దేశాన్ని ప్రేమిస్తూ ఆయన కలలను సాకారం చేయాలని పిలుపునిచ్చారు. రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి బోధమయానంద మాట్లాడుతూ స్వామి వివేకానంద బోధనలు చదివితే ఆత్మ విశ్వాసం పెరుగుతుందని, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శక్తి వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ కళాశాల ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ పీఎల్ శ్రీనివాస్, ఎస్వీ ఐటీ చైర్మన్ ప్రేమ్ నారాయణ చైర్మన్, ఉపాధ్యక్షులు నరేష్, ఎంపీ రవీంద్రనాథ్. భగవత్ వారణాసి కార్యదర్శి, వినోద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

### డిజిటల్ కనెక్టివిటీ పరిధిలోకి 93 లక్షల గృహాలు

ప్రయోజనాలను వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు ప్రత్యక్షంగా చూశారన్నారు. మూడేళ్లలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు కనెక్టివిటీ విస్తరించాలనేది తమ లక్ష్యమన్నారు శ్రీధర్ బాబు. రాష్ట్రంలో ఇప్పటికే 32 వేల కిలోమీటర్ల పొడవున ఫైబర్ ఆప్టిక్ కేబులు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

## తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రం



తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రం. ఇప్పుడు అప్పుల కుప్పగా మార్చారు అని రాజ్యసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా మాట్లాడారు. నిర్మల సీతారామన్ ఇంకా ఏమన్నారంటే? ఏపీ విభజన సమయంలో తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఉంది. కానీ ఇప్పుడు అది అప్పుల కుప్పగా తయారైంది. నేను ఏ పార్టీని తప్పుబట్టడం లేదు. ఇందిరాగాంధీ గెలిచిన మెదక్ నియోజకవర్గంలో తొలుత రైల్వే స్టేషన్‌ను మోదీ ప్రభుత్వమే ఏర్పాటు చేసింది. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని పునరుద్ధరించింది మోదీ ప్రభుత్వమే. ఎరువుల ఉత్పత్తిలో రికార్డు స్థాయిలో 12.7 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యాన్ని పెంచాం. నిజామాబాదులో పసుపు బోర్డు ఏర్పాటు చేసిన ఘనత ప్రధానిదే. అత్యద్భుతమైన పసుపు పండే ప్రాంతం నిజామాబాద్. తెలంగాణకు చేయూత అందించేందుకు కేంద్ర ప్రభుత్వం జహీరాబాద్‌లో పారిశ్రామిక కారిడార్‌ను ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుంది. వరంగల్‌లో పీఎం మిత్ర కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు, సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయం, బీబీనగర్‌లో ఎయిమ్స్, 2605 కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం, భారత్ మాల కింద నాలుగు గ్రీన్ కారిడార్లు, రైల్వేల అభివృద్ధి కోసం తెలంగాణకు రూ.5337 కోట్ల బడ్జెట్ కేటాయింపు, ఏరుపాలెం నంబూరు మధ్య , మల్కాన్ గిరి పాండురంగాపురం మధ్య 753 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే ట్రాక్ నిర్మాణం,ఐదు కొత్త వందేభారత్ ట్రైన్ల కేటాయింపు, 40రైల్వే స్టేషన్స్ రీడెవలప్, పీఎం ఆవాస్ అర్బన్ కింద రెండు లక్షల ఇళ్ల నిర్మాణం స్వచ్ఛ భారత్ మిషన్ కింద 31 లక్షల టాయిలెట్ల నిర్మాణం, జల్‌జీవన్ మిషన్ కింద 38 లక్షల నల్ల కనెక్షన్లు, 82 లక్షల ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డుల మంజూరు, 199 జనఔషధి కేంద్రాలను ఏర్పాటు ఇలా చెప్పుకుంటూ పోతే అనే అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాము అని వ్యాఖ్యానించారు.

## బీసీలకు భరోసా కల్పించిన ప్రభుత్వం

– బీసీ పొలిటికల్ జెఏసి విజ్ఞప్తికి స్పందించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

– బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



దేవరకద్ర ప్రతినిధి,ఫిబ్రవరి13(తీన్మార్ న్యూస్) : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో బీసీలకు విద్య,రాజకీయ,ఆర్థిక రంగాల్లో 42% రిజర్వేషన్లు చట్టబద్ధంగా కల్పించే విషయంలో ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం నాడు వనపర్తి జిల్లా మదనాపూర్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు మహేందర్ నాయుడుతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల బిల్లును వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో పెడతామని,శాసనసభ ఆమోదించిన బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అఖిలపక్ష ప్రతినిధి బృందం దిల్లీకి వెళ్లి ప్రధానితోపాటు అన్ని పార్టీల నేతలను కలిసి పార్లమెంటులో బిల్లు పాస్ చేయించేందుకు దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలను కూడగట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. బీసీలకు చట్టపరమైన రిజర్వేషన్లు వచ్చేదాకా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయవద్దని బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని బీసీ పొలిటికల్ జెఏసి చేసిన విజ్ఞప్తికి స్పందించిన ప్రభుత్వం రిజర్వేషన్లు పెంచాకే ఎన్నికలు నిర్వహిస్తామని నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని,బీసీల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. సమగ్ర కుల సర్వేలో ఇప్పటివరకు పాల్గొనని ప్రజలకు మరోసారి అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు.అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్లకు మద్దతివ్వాలని కోరారు.ఈ సమావేశంలో బీసీ పొలిటికల్ జెఏసి జిల్లా అధ్యక్షులు వనం తిరుపతయ్య యాదవ్,రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న,గౌడ సంఘం మండల అధ్యక్షులు అక్కల మహదేవన్ గౌడ్, నాయకులు సంపత్ కుమార్,రాఘవేందర్,కృష్ణయ్య,సాయిబాబా,శ్రవణ్,బత్తుల జితేందర్, దేవర శివ, గౌతమ్ శంకర్, మ్యాదరి రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లో జిల్లాలోని ఎంజీఎం, ప్రాంతీయ కంటి ఆసుపత్రి, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రి, నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆసుపత్రి, నర్సింగ్ కాలేజ్, వర్ధన్నపేట ప్రభుత్వ, ప్రభుత్వాసుపత్రుల పనితీరు, సాధించిన లక్ష్యాలు, అవసరాలపై కలెక్టర్ కూలంకషంగా సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. మాతా శిశు సంరక్షణ కేంద్రం, టి దయాగ్నస్టిక్ హబ్, ఎం ఎల్ హెచ్ పి పనితీరు వంటి పలు అంశాలపై కలెక్టర్ చర్చించి వైద్య అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలన్నారు. మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాల ద్వారా మెరుగైన వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసావాలు జరిగేలా పర్యవేక్షణ జరగాలని, ప్రసావానికి దగ్గరగా ఉన్న గర్భిణులను రెగ్యులర్గా మానిటరింగ్ చేయాలన్నారు. రెగ్యులర్గా చెకప్ సకాలంలో జరగాలని, ఏఎంసి రిజిస్ట్రేషన్ 100 శాతం కావాలన్నారు. ఆసుపత్రుల్లో అవసరమైన వారికి మందులు అందుబాటులో ఉంచి, రోగులకు అందేలా చూడాలని తెలిపారు. దయాగ్నస్టిక్ హబ్ ద్వారా ప్రస్తుతం ఫలితాలు ఆలస్యంగా అందుతున్నాయని, వీటిని తగ్గించి త్వరితంగా (ఫలితాల) రిపోర్ట్ ఇచ్చేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. పరీక్షా నమూనాలు టి హబ్ ద్వారా త్వరగా చేరుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. లక్ష్యసాధనలో వెనుకబడి ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను గుర్తించి, లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. ప్రతి ఆసుపత్రిలో పేషంట్ల హక్కులు, కర్తవ్యం వివరాలు తెలిపే బోర్డును ప్రదర్శించాలన్నారు. సికేఎం ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా క్యాంటీన్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని, సివిల్ వర్క్స్ చేయుటకు వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని సూపరింటెండెంట్ ను ఆదేశించారు. పేషేంట్ల సౌకర్యార్థం ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో ఆప్తోమిక్ సర్జన్ ను డెప్యూటషన్ ప్రాతిపదికన నియమించుటకు చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ ఆదేశించారు. నర్సంపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆన్లైన్లో తరగతులు నిర్వహించబడుతున్నాయని, ఆఫ్లైన్లో తరగతులు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఎంజీఎం ఆసుపత్రిలో శవ పరీక్షల కేంద్ర మరమ్మత్తులు ఏర్పాట్లపై సమీక్షించి అందులో వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో వెంటనే ఆటో జనరేటర్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు ప్రభుత్వాసుపత్రుల సూపరింటెండెంట్ లు కిషోర్, నరసింహస్వామి, భరత్ కుమార్ , పద్మావతి రామమూర్తి, ఆరంబోలు శ్రీనివాస్ సత్యజిత్ రే, వైద్యాధికారులు రాజు, లతా తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు అందుబాటులో ఉండాలి





## రోగులకు 24 గంటలు వైద్య సేవలు అందించాలి

జనగామ జిల్లా, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): గురువారం జనగామ జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సదరం క్యాంప్ నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు. డాక్టర్ ల తోను, రోగులతో మాట్లాడారు. రోగులను క్రమ పద్ధతిలో వారికి కేటాయించిన సీట్లలోనే కూర్చోబెట్టి పిలవాలని సదరం నిర్వాహకులకు చెప్పారు. చర్మ వ్యాధి సోకిన సంవత్సరం న్నర పాప శంకరపల్లి రన్విత ను కలెక్టర్ పలకరించారు. మెరుగైన వైద్యం అందిస్తామన్నారు. ఆసుపత్రిని ఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలన్నారు. డాక్టర్ అనురాధ తో కలిసి వివిధ రకాల సర్జరీ లు చేయించుకున్న స్త్రీ, పురుషుల వార్డ్ లను కలెక్టర్ సందర్శించి రోగులను పలకరించారు. ఎలా ఉన్నారు, ఎక్కడినుండి వచ్చారు, వైద్యం అందుతున్నదా, డాక్టర్ లు వస్తున్నారా, రోజులో ఎన్ని సార్లు వస్తున్నారు,
టిఫిన్, భోజనం ఇస్తున్నారా, అని అడుగుతూ కె షీట్ ను పరిశీలించారు. పెంబర్తి కి చెందిన సిహెచ్. వెంకటమ్మ, వెల్దండకు చెందిన నాగమ్మ లు స్పందిస్తూ డాక్టర్ లు అందుబాటులోనే ఉంటున్నారని, సకాలంలో వైద్యం అందిస్తున్నారని, భోజనం బాగుందని, ఎటువంటి ఇబ్బందులు లేవన్నారు. కంటి వైద్య విభాగాన్ని సందర్శించి పరిశీలించారు. సిటీ స్కాన్ ను, లిఫ్ట్ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట డాక్టర్ లు కేశవనాథ్, అశోక్, కంటి వైద్య డాక్టర్ సృజన్ కుమార్, సిబ్బంది, ఖాజా ఫాష తదితరులున్నారు.




# ఫాస్టాగ్‌కు సంబంధించి కొత్త నిబంధనలు

## ఫిబ్రవరి 17 నుంచి అమల్లోకి..

టోల్ రహదారులపై టోల్ వసూలు కోసం ఉద్దేశించిన ఫాస్టాగ్ లావాదేవీలకు సంబంధించి నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ముఖ్యంగా బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న ఫాస్టాగ్ వినియోగదారులకు కొత్తగా '70 నిమిషాల' వ్యవధిని నిర్దేశించింది. నిర్దేశిత సమయంలో బ్లాక్‌లిస్ట్‌లోంచి వైదొలగడంలో విఫలమైతే డబుల్ ఫీజు ఎదుర్కోవాల్సి ఉంటుంది. కొత్త నిబంధనలు ఫిబ్రవరి 17 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు జనవరి 28నే ఓ సర్క్యులర్ జారీ చేసింది. ఫాస్టాగ్‌లో తగిన బ్యాలెన్స్ లేకపోతే ఆ ఫాస్టాగ్ బ్లాక్‌లిస్ట్‌లోకి వెళుతుంది. టోల్‌ప్లాజా రీడర్ వద్దకు చేరుకునే సమయానికి 60 నిమిషాల కంటే ఎక్కువ సేపు ఫాస్టాగ్ ఇన్‌యాక్టివ్‌లో ఉంటే కోడ్ 176 ఎర్రర్‌ను చూపి లావాదేవీని తిరస్కరిస్తారు. అలాగే, స్కాన్ చేసిన 10 నిమిషాల తర్వాత ఇన్‌యాక్టివ్‌లోకి వెళ్లినా ఇదే కారణంతో లావాదేవీని తిరస్కరిస్తారు. ఇలాంటి సందర్భంలో పెనాల్టీ కింద రెట్టింపు టోల్ ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. ఒక్క బ్యాలెన్స్ మాత్రమే కాదు.. కేవైసీ వెరిఫికేషన్ పూర్తి చేయకపోవడం, ఛాసిస్ నంబర్‌కు, వెహికల్ నంబర్‌కు మధ్య పొంతన లేకపోవడం వంటి కారణాలతో ఫాస్టాగ్ బ్లాక్‌లిస్ట్‌లోకి వెళుతుంది. ఉదాహరణకు ఉదయం 9 గంటలకు మీ ఫాస్టాగ్ బ్లాక్‌లిస్ట్‌లోకి వెళ్లిందనుకుందాం. ఒకవేళ మీరు 10.30 గంటలకు టోల్‌ప్లాజాకు చేరుకుంటే.. మీ లావాదేవీ రిజెక్ట్ అవుతుంది. అదే 70 నిమిషాల్లోగా బ్లాక్‌లిస్ట్‌కు సంబంధించిన బ్యాలెన్స్ నింపడం, పెండింగ్ కేవైసీని పూర్తి చేయడం చేస్తే లావాదేవీ సజావుగా పూర్తవుతుంది. అదేవిధంగా టోల్ రీడ్ జరిగిన 10 నిమిషాల తర్వాత కూడా బ్లాక్‌లిస్ట్‌లో ఉన్నా ఆ లావాదేవీ తిరస్కరిస్తారు. కాబట్టి ఈ నిబంధన గురించి వాహనదారులు తెలుసుకోవడం ముఖ్యం. ఫాస్టాగ్‌ను చివరి నిమిషంలో రీఛార్జి చేసే అలవాటు ఉన్న వారు దీన్ని దృష్టిలో పెట్టుకుని ముందుగానే రీఛార్జి చేసుకోవడం మంచిది.




## ఐపీఎల్ 2025 కో-ప్రజెంటర్‌గా కాంపా కోలా

రిలయన్స్ కన్జ్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ యాజమాన్యంలోని సాఫ్ట్ డ్రింక్ బ్రాండ్ కాంపా కోలా తన బ్రాండ్‌ను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు నిర్ణయించింది. తద్వారా ఈ విభాగంలో ఆధిపత్యం చెలాయిస్తున్న కోకాకోలా వంటి అంతర్జాతీయ కంపెనీలకు గట్టి పోటీ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. తాజాగా బ్రాండ్‌కు మరింత ప్రాచుర్యం కల్పించేందుకు గానూ ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 కో-ప్రెజెంటర్ హక్కుల్ని దక్కించుకుంది. ఇందుకోసం రూ.200 కోట్లు వెచ్చించనుంది. గత ఐపీఎల్ సీజన్‌లో ఈ కో- ప్రెజెంటింగ్ హక్కుల్ని కోకాకోలాకు చెందిన థమ్స్ అప్ రూ.200 కోట్లకు దక్కించుకుంది. ఇదే మొత్తానికి కాంపా కోలా ఈ ఏడాది కో-ప్రెజంటర్‌గా వ్యవహరించనుంది. కాంపా కోలా ద్వారా శీతల పానీయాల మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చిన రిలయన్స్ సంస్థ.. రాస్కిక్ గ్లూకో ఎనర్జీ డ్రింక్, స్పోర్ట్స్ డ్రింక్స్ స్పిన్నర్‌ను తీసుకొచ్చింది. వీటి ధరలను రూ.10గా కంపెనీ నిర్ణయించింది. కాంపాతో పాటు వీటికీ విస్తృత ప్రచారం కల్పించాలన్న ఉద్దేశంతో ఐపీఎల్ టీమ్‌లతో జట్టుకట్టింది. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, ముంబయి ఇండియన్స్.. నాలుగు జట్లతో స్పాన్సర్‌షిప్ ఒప్పందాలు కుదుర్చుకుంది. మరోవైపు కోకాకోలా చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో తన భాగస్వామ్యాలను కొనసాగిస్తోంది.




## శ్రీలంకలో పవన విద్యుత్ ప్రాజెక్టుల నుంచి వైదొలిగిన అదానీ

అదానీ గ్రూప్‌నకు చెందిన అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ శ్రీలంకలో రెండు పవన విద్యుత్ ప్రాజెక్టుల నుంచి వైదొలిగింది. ఈ విషయాన్ని కంపెనీ స్వయంగా ప్రకటించింది. శ్రీలంక ప్రభుత్వం కోరుకుంటే భవిష్యత్తులో సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపింది. దేశంలో పవన విద్యుత్ కేంద్రాల ఏర్పాటు, విద్యుత్ పంపిణీకి అదానీ గ్రీన్‌తో గతంలో శ్రీలంక ప్రభుత్వం ఒప్పందం చేసకుంది. రెండు పవన విద్యుత్ ప్రాజెక్టుల విలువ 1 బిలియన్ డాలర్లు. గతేడాది మేలో అప్పటి శ్రీలంక ప్రభుత్వం అదానీ సంస్థ నుంచి విద్యుత్ కొనుగోలు చేసేందుకు యూనిట్‌కు 0.0826 డాలర్లు చెల్లించేందుకు విద్యుత్ కొనుగోలు ఒప్పందం కుదుర్చుకుంది. మరోవైపు.. భారత్‌లో భారీ సోలార్ ఎనర్జీ ప్రాజెక్టును దక్కించుకొనేందుకు అదానీ గ్రూప్ లంచాలు ఇవ్వజూపినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నిధుల్లో అమెరికా ఇన్వెస్టర్ల నిధులు ఉండడంతో ఇదే చట్టం కింద అమెరికా సర్కారు విచారణకు ఆదేశించింది. ఈ నేపథ్యంలో శ్రీలంకలో కొత్తగా కొలువుదీరిన అనుర కుమార దిసనాయకే నేతృత్వంలోని ప్రభుత్వం అదానీ గ్రూప్‌తో గత ఒప్పందాలను రద్దు చేసి, దర్యాప్తునకు ఆదేశించింది. ఆపై ఒప్పందాలను సమీక్షించి, యూనిట్‌కు 0.06 డాలర్ల కంటే తక్కువ ధరకు విద్యుత్ అందించాలని అదానీ గ్రూప్‌ను కోరింది. ఈ డిమాండ్‌ను అంగీకరించని అదానీ గ్రూప్.. ప్రాజెక్ట్ నుంచి వైదొలిగింది.

# ఆరంభ లాభాలు ఆవిరి..

## వరుసగా ఏడో రోజూ నష్టాల్లోనే..

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. దేశీయంగా రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం, కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో ఈ ఉదయం సూచీలు రాణించాయి. వరుస నష్టాల నుంచి ఊరట లభించందనుకుంటున్న తరుణంలో గురువారం ఎఫ్అండ్ఓ వీక్లీ ఎక్స్‌పైరీ ఉండడం, అంతర్జాతీయ సంకేతాల నేపథ్యంలో మళ్లీ సూచీలు వెనక్కి మళ్లాయి. దీంతో వరుసగా ఏడో రోజూ సూచీలు నష్టాలకే పరిమితం అయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 76,201.10 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,171.08) వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. కొనుగోళ్ల మద్దతుతో దాదాపు 600 పాయింట్ల మేర లాభపడి 76,764.53 వద్ద గరిష్ఠాన్ని తాకింది. ఆఖర్లో మళ్లీ అమ్మకాల ఒత్తిడి కారణంగా 32.11 పాయింట్ల నష్టంతో 76,138.97 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 13.85 పాయింట్ల నష్టంతో 23,031.40 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 3 పైసలు బలపడి 86.92 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఇన్ఫోసిస్, ఎల్అండ్‌టీ, నెస్లే ఇండియా, ఎస్‌బీఐ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, సన్‌ఫార్మా, బజాజ్ ఫైనాన్స్, జొమాటో షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 74.30 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2941.70 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.







# నిస్సాన్-హెూండా విలీనానికి బ్రేక్..

## అధికారికంగా ప్రకటించిన సంస్థలు

టోక్యో: జపాన్‌కు చెందిన ఆటోమొబైల్ కంపెనీలు హెూండా, నిస్సాన్ విలీనానికి బ్రేక్ పడింది. తమ వ్యాపారాలను విలీనం చేయాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు ఇరు కంపెనీలు గురువారం సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. విలీన చర్చలపై ముందుకెళ్లకూడదని ఇరు సంస్థల బోర్డులు నిర్ణయించాయని పేర్కొన్నాయి. దీంతో మూడో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ ఒకటి అవతరించబోతోందన్న అంచనాలకు ఆదిలోనే బ్రేక్ పడింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పోటీని ఎదుర్కొనేందుకు జపాన్‌కు చెందిన దిగ్గజ వాహన సంస్థలైన హెూండా మోటార్ కో, నిస్సాన్ మోటార్ కార్పొరేషన్ తమ వ్యాపారాలను విలీనం చేసి ఓ జాయింట్ వెంచర్‌ను ఏర్పాటుచేయనున్నట్లు గతేడాది డిసెంబర్‌లో తెలిపాయి. నిస్సాన్ అనుబంధ సంస్థ అయిన మిత్సుబిషి మోటార్స్ కార్పొరేషన్ కూడా ఇందులో భాగమౌతామని ప్రకటించింది. ఇందుకోసం మూడు సంస్థలూ కలిసి చర్చలు ప్రారంభించాయి. తద్వారా టయోటా, ఫోక్స్‌వ్యాగన్‌కు పోటీగా మూడో అతిపెద్ద వాహన సంస్థ అవతరిస్తుందని పరిశ్రమ వర్గాలు అంచనా వేశాయి. అయితే, విలీన చర్చలు ప్రారంభమైనప్పటినుంచి ఆశించిన మేర ముందడుగు పడలేదు. దీంతో త్వరలోనే ఈ విలీనానికి బ్రేక్ పడొచ్చని జపాన్ మీడియా వర్గాలు కొన్ని రోజుల క్రితమే పేర్కొన్నాయి. ఈనేపథ్యంలో అధికారికంగా బ్రేక్ వేస్తున్నట్లు తాజాగా ఇరు సంస్థలు పేర్కొనడం గమనార్హం. అయితే, ఇదివరకే నిస్సాన్, హెూండా, మిత్సుబిషిలో తమ విద్యుత్ వాహన విడిభాగాలను పంచుకోవడానికి ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఆ విషయంలో మాత్రం కలిసే ముందుకెళ్లనున్నాయి.

## ఈ ఆర్థిక సంవత్సరంలోనూ

# పీఎఫ్ వడ్డీ 8.25 శాతమే!





ఉద్యోగుల భవిష్య నిధి ఖాతాల్లో నిల్వలపై పాత వడ్డీ రేటే కొనసాగే అవకాశం ఉందని తెలుస్తోంది. 2024-25 సంవత్సరానికి గానూ ప్రావిడెంట్ ఫండ్ డిపాజిట్లపై వడ్డీ రేటు 8.25 శాతంగా ఉండొచ్చని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఫిబ్రవరి 28న నిర్వహించే సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సమావేశంలో ఈపీఎఫ్ఓ ప్రకటన ఉండనుంది. సీబీటీ సమావేశంలో వడ్డీ రేట్లపై నిర్ణయం తీసుకున్నాక అందుకు కేంద్ర ఆర్థిక శాఖ ఆమోదం తెలపాల్సి ఉంటుంది. ప్రభుత్వం నుంచి ఆమోదం వచ్చిన తర్వాత వడ్డీ రేటును ఈపీఎఫ్ఓ అధికారికంగా నోటిఫై చేస్తుంది. ఆ తర్వాత వడ్డీ మొత్తాన్ని ఈపీఎఫ్ఓ 6 కోట్ల చందాదారుల ఖాతాల్లో జమ చేస్తుంది. గత ఆర్థిక సంవత్సరంలో ఈపీఎఫ్ఓ వడ్డీ రేటు 8.25 శాతంగా ఉంది. ఈ ఏడాది కూడా ఇదే వడ్డీ రేటు కొనసాగించే అవకాశం ఉన్నట్లు సమాచారం. 2024- 25 ఆర్థిక సంవత్సరంలో ఈపీఎఫ్ఓ ఇప్పటివరకు 5 కోట్లకు పైగా క్లెయిమ్‌లను ప్రాసెస్ చేసింది. దీని విలువ రూ.2.05 లక్షల కోట్లు. 2023- 24లో మొత్తంగా రూ.1.82 లక్షల కోట్లు విలువైన 4.45 కోట్ల క్లెయిమ్‌లను పరిష్కరించించినట్లు కేంద్రం ఇటీవల పార్లమెంట్‌కు తెలిపింది.

# ఆండ్రాయిడ్ యూజర్లకూ యాపిల్ టీవీ..

## గూగుల్ ప్లే స్టోర్‌లో యాప్

ప్రముఖ టెక్ దిగ్గజం యాపిల్.. తన యాపిల్ టీవీ సేవల్ని విస్తృతం చేసింది. యాపిల్ ఒరిజినల్ సిరీస్‌లను ఆండ్రాయిడ్ యూజర్లకు అందుబాటులోకి తీసుకొచ్చింది. స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్లెట్లు, ఫోల్డబుల్ మొబైల్స్‌లోనూ యాపిల్ టీవీ యాప్‌లోని కంటెంట్ వీక్షించే సదుపాయం కల్పించింది. ఇప్పటికే ఈ యాప్ యూజర్లకు అందుబాటులోకి వచ్చిందని కంపెనీ తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా ఈ యాపిల్ టీవీ అందుబాటులోకి వచ్చిందని టెక్ దిగ్గజం తెలిపింది. గూగుల్ ప్లే అకౌంట్ ద్వారా యాపిల్ టీవీం, ఎంఎల్ఎస్ సీజన్ పాస్‌లను వినియోగించుకోవచ్చని వెల్లడించింది. గూగుల్ ప్లే స్టోర్‌కి వెళ్లి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని సేవల్ని పొందొచ్చని యాపిల్ తెలిపింది. అయితే ఈ యాప్ అన్ని ఆండ్రాయిడ్ డివైజ్‌లకు సపోర్ట్ చేయదు. ఆండ్రాయిడ్ 11, అంతకంటే ఎక్కువ వెర్షన్‌తో నడుస్తున్న ఆండ్రాయిడ్ డివైజ్‌లకు మాత్రమే ఈ యాప్ సపోర్ట్ చేస్తుందని యాపిల్ స్పష్టం చేసింది. ఏడు రోజుల ఉచిత ట్రయల్‌తో యాపిల్ టీవీం సదుపాయం అందిస్తోంది. ఐక్లౌడ్ ఖాతా ఉన్న వినియోగదారులు ఆండ్రాయిడ్ డివైజుల్లో తమ ఐక్లౌడ్ ఐడీని ఉపయోగించి లాగిన్ అవ్వొచ్చు. వాచ్‌లిస్ట్, కంటిన్యూ వాచింగ్.. లాంటి ఫీచర్లు యాపిల్ టీవీ యాప్‌లో ఉన్నాయి. వైఫై లేదా మొబైల్ నెట్‌వర్క్‌కు సపోర్ట్ చేస్తుంది. ఆఫ్‌లైన్ కంటెంట్ వీక్షించేందుకు డౌన్‌లోడ్ చేసుకొనే సామర్థ్యం కూడా ఉంది.




# క్విక్ కామర్స్‌లోకి అమెజాన్..

## 10 నిమిషాల్లోనే డెలివరీ

ఈ మధ్య క్విక్ కామర్స్‌కు విపరీతంగా ఆదరణ లభిస్తోంది. కావాల్సిన సరకులు నిమిషాల్లో ఇంటి ముందుకురావడంతో చాలామంది ఈ సేవలను వినియోగించుకుంటున్నారు. దీంతో దిగ్గజ సంస్థలు సైతం వీటివైపు మొగ్గు చూపుతున్నాయి. తాజాగా ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ అమెజాన్ కూడా ఈ రంగంలోకి అడుగుపెట్టింది. 10 నిమిషాల్లోనే డెలివరీ సేవలను ప్రారంభించింది. అయితే, ప్రస్తుతానికి బెంగళూరులో మాత్రమే ఈ సేవలను అందుబాటులోకి తెచ్చింది. 'అమెజాన్ నౌ' పేరుతో తీసుకొచ్చిన ఈ సర్వీసులను ప్రస్తుతం బెంగళూరులోని కొన్ని ఎంపిక చేసిన ప్రాంతాల్లో ప్రారంభించింది. రానున్న రోజుల్లో మరిన్ని ప్రాంతాలకు విస్తరించడంతో పాటు ఇతర నగరాల్లోనూ ఈ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈమేరకు కంపెనీ అధికార ప్రతినిధిని ఉటంకిస్తూ ఓ ఆంగ్ల మీడియా కథనం వెల్లడించింది. క్విక్ కామర్స్ సేవల్లో భాగంగా 1,000-2,000 ఉత్పత్తులు డెలివరీలు చేయడానికి సిద్ధంగా గతంలోనే అమెజాన్ వెల్లడించింది. ఇందుకోసం కొన్ని నెలలుగా ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందుకోసం ప్రత్యేకమైన రిక్రూట్‌మెంట్‌ను కూడా చేపట్టినట్లు తెలుస్తోంది. కూరగాయలు, కిరణా వస్తువులు వంటి నిత్యావసరాలతో పాటు బ్యూటీ, గృహెూపకరణాలను కూడా 10 నిమిషాల్లో డెలివరీ చేసేలా చర్యలు చేపడుతోంది. ప్రస్తుతం బ్లింకిట్, స్విగ్గీ, జెప్టోతో పాటు మరో ఇ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ కూడా క్విక్ కామర్స్ సేవలను అందిస్తోంది. 'మినిట్స్' పేరుతో ఫ్లిప్‌కార్ట్ గత ఆగస్టులో వీటిని ప్రారంభించగా.. ఇప్పటికే 120-150 వరకు డార్క్ స్టోర్స్‌ను ఏర్పాటుచేసింది. ఈ ఏడాది బిగ్ బిలియన్ డే సేల్స్ ప్రారంభం అయ్యే నాటికి ఈ సంఖ్య 500-550కి పెంచాలని చూస్తోంది.








# ఆ రోజు బ్యాంకులకు సెలవు రద్దు..

## ఆర్‌బీఐ నిర్ణయం

సెలవుల విషయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఓ ప్రకటన చేసింది. మార్చి 31న బ్యాంకు సెలవు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. 2024-2025 ఆర్థిక సంవత్సరం ముగింపు రోజు కావడంతో అన్ని లావాదేవీలు అదే రోజు నమోదు అయ్యేలా చూసేందుకు దానిని రద్దు చేసింది. ఏప్రిల్ ఒకటి నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానుంది. దాంతో పాత సంవత్సరం ముగింపు రోజే ప్రభుత్వ ఆదాయం, చెల్లింపులు పూర్తవ్వాలి. అందుకే ఆ లావాదేవీలు నిర్వహించే బ్యాంకులు విధులు నిర్వర్తించేలా ఆర్‌బీఐ నిర్ణయం తీసుకుంది. అలాగే ఆదాయపు పన్ను, జీఎస్టీ, కస్టమ్స్, ఎక్సైజ్ డ్యూటీ వంటి ప్రభుత్వ పన్ను చెల్లింపులు, పెన్షన్ చెల్లింపులు, ప్రభుత్వ సబ్సిడీలు, జీతభత్యాలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన లావాదేవీలు చేసుకోవడానికి వీలుఉంటుంది.



# ప్రయాణీకుల వాహనాల పంపిణీలో 1.60 శాతం వృద్ధి

2024 జనవరితో పోలిస్తే, గత నెల జనవరిలో డీలర్లకు మొత్తం ప్రయాణికుల వాహనాల పంపిణీ 1.60 శాతం పెరిగి 3.99 లక్షల యూనిట్లకు చేరినట్లు భారత ఆటోమొబైల్ తయారీదారుల అసోసియేషన్ గురువారం తెలిపింది. 2024 జనవరిలో మొత్తం ప్యాసింజర్ వాహనాల హెూల్‌సేల్స్ 3.93 లక్షల యూనిట్లుగా ఉన్నాయి. కార్ల హెూల్‌సేల్స్ 2024 జనవరి (1.26 లక్షల యూనిట్లు)తో పోలిస్తే, ఈ ఏడాది జనవరిలో 1.27 లక్షల యూనిట్ల వద్ద స్థిరంగా ఉన్నాయని ఒక ప్రకటనలో తెలిపింది. దేశంలోని అతి పెద్ద కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ ఇండియా గత జనవరిలో 4 శాతం వృద్ధితో 1.73 లక్షల యూనిట్లను విక్రయించింది. ఈ సంస్థ 2024 జనవరిలో సుమారు 1.67 లక్షల వాహనాలను విక్రయించింది. ద్విచక్ర వాహనాల పంపిణీ గడచిన జనవరిలో 2.10 శాతం వృద్ధితో 15.26 లక్షల యూనిట్లకు చేరుకున్నాయి. స్కూటర్ డిస్పాచ్‌లు గత నెలలో 12.40 శాతం పెరిగి 5.48 లక్షల యూనిట్లకు చేరుకున్నాయి.

# బుమ్రా ఆడతాడని భారీ ఆశలే పెట్టుకొన్నాం



## ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత్ చివరి వన్డే సిరీస్‌ను ఘనంగా ముగించింది. ఇంగ్లండ్‌పై మూడు వన్డేల సిరీస్‌ను 3–0 తేడాతో క్లీన్‌స్వీప్ చేసింది. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా లేకుండానే మెగా టోర్నీలో ఆడేందుకు సిద్ధమవుతోంది. వెన్ను నొప్పికి సంబంధించి స్కానింగ్‌లు బాగానే ఉన్నప్పటికీ.. అతడు పూర్తిస్థాయిలో బౌలింగ్ చేయడం కష్టమేనన్న ఉద్దేశంతో విశ్రాంతి ఇవ్వడానికే మేనేజ్‌మెంట్ మొగ్గు చూపింది. ఈ విషయంపై ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ స్పందించాడు. ఇంగ్లండ్‌తో మూడో వన్డే అనంతరం క్రీడా ఛానల్‌తో మాట్లాడాడు. "జస్‌ప్రీత్ బుమ్రా వంటి పేసర్ జట్టులో ఉండాలని ఎవరైనా కోరుకుంటారు. మేం కూడా అతడు ఆడతాడనే ఆశాభావంతోనే ఉన్నాం. కానీ, అన్నీ మన చేతుల్లో ఉండవు. అతడు ప్రపంచస్థాయి క్లాసిక్ ప్లేయర్. భవిష్యత్తులో మరిన్ని కీలక మ్యాచ్‌లు ఆడాల్సిన అవసరం ఉంది. అందుకే, అతడికి విశ్రాంతి ఇవ్వాలని నిర్ణయించాం. అంతకుమించి ఇతర విషయాలను వెల్లడించం. అయితే, బుమ్రా గైర్హాజరీతో యువ పేసర్లకు మంచి అవకాశం దొరికింది. హర్షిత్, అర్ష్‌దీప్ సింగ్ నుంచి నాణ్యమైన ప్రదర్శన వస్తుందని భావిస్తున్నా. దేశం కోసం తమవంతు బాధ్యత తీసుకోవాలి. ఐసీసీ టోర్నీలో ఆడే అవకాశం రావడం సులువేం కాదు. ఇంగ్లండ్‌పై హర్షిత్ అద్భుతంగా ఆడాడు. కీలకమైన వికెట్లు తీసి సత్తా చాటాడు. షమీ వంటి సీనియర్ పేసర్ జట్టులో ఉన్నాడు. కుర్రాళ్లకు మార్గనిర్దేశం చేస్తాడు. ఇది జట్టుకు అదనపు ప్రయోజనం" అని గంభీర్ వెల్లడించాడు.

# బుమ్రా ప్లేస్ భర్తీ కష్టమే..

## పాత బంతితో హర్షిత్ ప్రమాదకరమే : పార్థివ్ పటేల్



ఇంగ్లండ్‌తో సిరీస్‌లోనే వన్డేల్లోకి అరంగేట్రం చేసిన యువ బౌలర్ హర్షిత్ రాణా మెరుగైన ప్రదర్శనే ఇచ్చాడు. దీంతో బుమ్రా గైర్హాజరీలో ఛాంపియన్స్ ట్రోఫీ స్క్వాడ్‌లోనూ హర్షిత్‌కు అవకాశం దక్కింది. సీనియర్ పేసర్ మహ్మద్ షమీతో కలిసి కొత్త బంతిని పంచుకోవాల్సి ఉంది. అయితే, అతడు పాత బంతితో ప్రమాదకరంగా అనిపిస్తాడని.. మొదటి స్పెల్‌లో భారీగా పరుగులు ఇస్తున్నట్లు భారత మాజీ క్రికెటర్ పార్థివ్ పటేల్ వెల్లడించాడు. అలాగే బుమ్రా ప్లేస్‌ను భర్తీ చేయడం తేలికైన విషయం కాదని స్పష్టం చేశాడు. "కొత్త బంతితో హర్షిత్ బాగా పరుగులు ఇస్తున్నాడు. ఓపెనింగ్ స్పెల్‌లో కాస్త భిన్నమైన బౌలర్‌గా కనిపిస్తున్నాడు. అతడు స్వింగ్ బౌలర్ కాదు. పిచ్‌పై బలంగా బంతిని విసిరే బౌలర్. అందుకే, బంతి పాతబడిన తర్వాత వికెట్లు తీయడం అతడికి సులువైంది. హార్దిక్ పాండ్యతో మొదటి వన్డేలో కొత్త బంతితోనే బౌలింగ్ చేయించారు. ఛాంపియన్స్ ట్రోఫీలోనూ అదే చేస్తారా? అంటే చెప్పలేం. రెండు లేదా మూడు ఓవర్లు నాణ్యంగా వేస్తేనే అతడిని కొనసాగించే అవకాశం ఉంది. బుమ్రా ప్లేస్‌ను రాణాతో భర్తీ చేయడం చాలా కష్టమే. కొత్త బంతితో అతడు ఎక్కువగా వికెట్లు తీయలేదు. అయితే, ఈ విభాగంలో కాస్త మెరుగైతే మాత్రం ఛాంపియన్స్ ట్రోఫీలో హర్షిత్‌ను ఎదుర్కోవడం ప్రత్యర్థులకు కష్టమే" అని పార్థివ్ తెలిపాడు.




## ఆర్సీబీ కొత్త సారథిగా

# రజత్ పటీదార్

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు కొత్త సారథి వచ్చాడు. యువ బ్యాటర్ రజత్ పటీదార్‌కు బాధ్యతలు అప్పగిస్తూ మేనేజ్‌మెంట్ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టింది. గత సీజన్‌లో ఆర్సీబీని నడిపించిన ఫాఫ్ డుప్లెసిస్‌ను ఈసారి రిటైన్ చేసుకోలేదు. అలాగే మెగా వేలంలో దక్కించుకోలేదు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ జట్టులో ఉన్నప్పటికీ.. కెప్టెన్సీ వైపు మొగ్గు చూపలేదు. మరో సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్‌తోపాటు కృనాల్ పాండ్య కూడా ఈ రేసులో నిలిచారు. అయితే, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా రజత్‌కే కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. 31 ఏళ్ల రజత్ పటీదార్ భారత్ తరఫున గతేడాదే టెస్టుల్లోకి అరంగేట్రం చేయగా.. 2023లో వన్డేల్లోకి వచ్చాడు. టీమ్‌ఇండియాకు కేవలం మూడు టెస్టులు, ఒకే ఒక్క వన్డే మాత్రమే ఆడాడు. ఇప్పటి వరకు అంతర్జాతీయ టీ20లు ఆడిన అనుభవం అతడికి లేకపోవడం గమనార్హం. ఐపీఎల్‌లో 2021లోకి అడుగుపెట్టిన రజత్ ఇప్పటి వరకు 27 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. 34.74 సగటుతో 799 పరుగులు చేశాడు. గత ఐపీఎల్ మెగా వేలానికి ముందు ఆర్సీబీ రిటైన్ చేసుకున్న జాబితాలో ఉన్నాడు. అతడిని రూ. 11 కోట్లకు ఆర్సీబీ అట్టిపెట్టుకుంది.

### కోహ్లీ స్పందన..

ఆర్సీబీ సారథిగా నియమితులైన రజత్ పటీదార్‌కు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అభినందనలు తెలిపాడు. ఈ మేరకు ఆర్సీబీ ఓ వీడియోను పోస్టు చేసింది. 'నాతో పాటు జట్టులోని ప్రతి ఒక్కరూ నీ వెనుకే ఉంటాం. జట్టులో నువ్వు ఎదిగిన తీరు అద్భుతం. ఆర్సీబీ అభిమానుల్లో నీకంటూ ప్రత్యేక స్థానం ఉంది. ఈ బాధ్యతలకు నువ్వు అర్హుడివి" అని కోహ్లీ వెల్లడించాడు.



## ఆ ప్లాన్స్ ఇక్కడ చెప్పలేం..

# అదే ఫాలో అవుతాం

**- రోహిత్ శర్మ**

ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయడం సంతోషంగా ఉందని భారత సారథి రోహిత్ శర్మ తెలిపాడు. ఛాంపియన్స్ ట్రోఫీ ముంగిట జట్టులోని ప్రతిఒక్కరూ ఫామ్ అందుకున్నట్లు వెల్లడించాడు. యువ క్రికెటర్లూ తమ బాధ్యతలను స్వీకరించేందుకు సిద్ధమైనట్లు పేర్కొన్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ లో అమలుచేయబోయే ప్లాన్స్ గురించి ఇక్కడ మాట్లాడలేమని.. గత వన్డే ప్రపంచకప్‌లో ఆడిన తీరునే కొనసాగిస్తామని స్పష్టంచేశాడు. "జట్టులో ఇప్పుడు చాలా స్వేచ్ఛ ఉంది. సిరీస్ ఆసాంతం జోరైన ప్రదర్శన చూపించాం. ఇంగ్లండ్ బౌలర్లపై ఆధిపత్యం సాధించాం. గత వన్డే ప్రపంచకప్ మంచి ఉదాహరణ. దానినే కొనసాగిస్తున్నాం. కొన్నిసార్లు మనం అనుకున్నట్లు ఫలితా లు రాకపోవచ్చు. వాటినుంచి పాఠాలు నేర్చుకుంటాం. ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించి ప్రణాళికలను ఇప్పుడే, ఇక్కడే వెల్లడించలేను. నిలకడైన ప్రదర్శన చేస్తామని మాత్రం చెబుతా. జట్టులోని ప్రతిఒక్కరూ స్పష్టతతో ఉన్నారు. ఇప్పుడీ సిరీస్‌లో విజయం సాధించినా.. ఇంకా కొన్ని అంశాల్లో మెరుగుకావాల్సి ఉంది. తప్పకుండా వాటిపై దృష్టిసారించి ముందుకుసాగుతాం" అని రోహిత్ తెలిపాడు.

# ఇదేమీ గోల్ఫ్ టూర్ కాదు..

## ఇంగ్లండ్‌పై కెవిన్ పీటర్సన్ ఆగ్రహం



భారత పర్యటనలో రెండు సిరీస్‌లను ఇంగ్లండ్ కోల్పోయింది. తొలుత టీ20 సిరీస్‌ను 4–1 తేడాతో చేజార్చుకోగా.. వన్డే సిరీస్‌ను 3–0 తేడాతో కోల్పోయింది. ఛాంపియన్స్ ట్రోఫీకి ముంగిట తమ జట్టుకు ఎదురైన పరాభవంపై మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్ అసహనం వ్యక్తం చేశాడు. తాజాగా మూడో వన్డేలోనూ 142 పరుగుల తేడాతో భారత్ చేతిలో ఇంగ్లండ్‌కు పరాభవం ఎదురైంది. ఈ సందర్భంగా టీమ్‌ఇండియా మాజీ కోచ్ రవిశాస్త్రి చేసిన 'ప్రాక్టీస్ సెషన్' వ్యాఖ్యలపై పీటర్సన్ స్పందించాడు. కేవలం ఒకేఒక్క ప్రాక్టీస్ సెషన్‌లో ఇంగ్లండ్ పాల్గొందనే వార్తలు వచ్చాయి. "నేను, రవిశాస్త్రి మ్యాచ్ గురించి మాట్లాడుకుంటూ ఉన్నాం. గత వారం కనీసం ఒక్క ప్రాక్టీస్ సెషన్‌లోనూ ఇంగ్లండ్ ప్లేయర్లు పాల్గొనలేదని తెలిసి ఆశ్చర్యపోయా. నాగ్‌పూర్ వేదికగా జరిగిన మొదటి వన్డే ముందు కూడా ప్రాక్టీస్ చేయలేదట. కేవలం జోరూట్ మాత్రమే నెట్స్‌కు వచ్చాడని తెలిసింది. అలాంటప్పుడు భారత పర్యటనకు మీరు రావొద్దు. ఇలా అన్నందుకు క్షమించాలి. ఎందుకంటే ఉపఖండం పిచ్‌లపై ఆడాలంటే సాధన చాలా అవసరం. లేదు మేం ఇలానే పొరపాట్లు చేస్తూ ఉంటాం.. ప్రాక్టీస్ సెషన్‌కు వెళ్లమని అనుకుంటే ఆగిపోండి. క్రీడల్లో మంచి ప్రాక్టీస్ లేకపోతే అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడం చాలా కష్టం. టీ20 సిరీస్‌ను కోల్పోయినా సరే మెరుగ్గా ఆడాలనే లక్ష్యం లేకపోతే ఎలా?. గోల్ఫ్ ఆడేందుకు ఆసక్తి చూపించిన ప్లేయర్లు క్రికెట్‌ను ప్రాక్టీస్ చేయడంపై దృష్టిసారించలేకపోయారు. మీరు దానిని ఆస్వాదించారు. కానీ, మ్యాచ్‌లు గెలిచేటప్పుడు అవన్నీ చేస్తే బాగుండేది. కానీ, ఓటములను చవిచూస్తూనే ఆడారంటే ఏమనుకోవాలి. ఇదేమీ గోల్ఫ్ టూర్ కాదుగా.. క్రికెట్ పర్యటన కదా. మీరు భారత పిచ్ పరిస్థితులకు మర్యాద ఇవ్వలేదు. ఇక్కడ ఆడటం తేలికైన విషయం కాదు" అని కెవిన్ వ్యాఖ్యానించాడు.



## ఇద్దరు వికెట్ కీపర్లతో ఆడలేం..

# అతడే నంబర్ వన్ : గంభీర్

ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌ను 4–1తో, వన్డే సిరీస్‌ను 3–0తో క్లీన్‌స్వీప్ చేసి టీమ్‌ఇండియా జోష్ మీదుంది. ఇదే ఊపును ఛాంపియన్స్ లోనూ ప్రదర్శించాలనుకుంటోంది. ఈ మెగా టోర్నీ కోసం మరో రెండు రోజుల్లో భారత జట్టు దుబాయ్‌కి వెళ్లనుంది. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్‌ఇండియా తుది జట్టు ఎలా ఉండనుంది? ఎవరికి ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కుతుంది? ఎవరు బెంచ్‌కు పరిమితమవుతారనే దానిపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా వికెట్‌కీపర్‌గా యువ ఆటగాడు రిషభ్ పంత్‌ను తీసుకుంటారా? లేదా ఇంగ్లాండ్‌తో సిరీస్‌లో రాణించిన కేఎల్ రాహుల్‌నే కొనసాగిస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. దీనిపై భారత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ క్లారిటీ ఇచ్చాడు. ఈ మెగా టోర్నీలో కేఎల్ రాహులే తమ ఫస్ట్ ఛాయిస్ వికెట్‌కీపర్ అని గంభీర్ తెలిపాడు. 'కేఎల్ రాహుల్ ఇప్పుడు మా నంబర్ వన్ వికెట్ కీపర్. ఇప్పటికైతే ఇదే చెప్పగలను. రిషభ్ పంత్ కు ఏ క్షణంలోనైనా అవకాశం రావచ్చు. కేఎల్ రాహుల్ రాణిస్తున్నాడు. అయితే, జట్టులో ఇద్దరు నాణ్యమైన వికెట్‌కీపర్‌లు ఉంటే ఒకే మ్యాచ్‌లో ఇద్దరిని ఆడించలేం. ఇక రాహుల్‌ని ఐదో స్థానంలోనే ఆడిస్తారా? అంటే అది కూడా స్పష్టంగా చెప్పలేం. ఏ ప్లేయర్ అయినా ఐదో స్థానంలో ఆడొచ్చు. ఆటగాడి కన్నా జట్టు ప్రయోజనాలే ముఖ్యం. ఆ సమయంలో సగటు, రికార్డులు చూడం. ఏ ఆటగాడు బాగా రాణించగలడో మాత్రమే చూస్తాం' అని గంభీర్ పేర్కొన్నాడు.

## ఫ్యామిలీలు లేకుండానే ఛాంపియన్స్ ట్రోఫీకి

# టీమిండియా క్రికెటర్లు



**న్యూఢిల్లీ:** బీసీసీఐ కొత్తగా ప్రవేశపెట్టిన ట్రావెల్ పాలసీ అమలులోకి రానున్నది. చాంపియన్స్ ట్రోఫీతో ఆ రూల్‌ను అమలు పరచనున్నారు. ఫిబ్రవరి 15వ తేదీన ఇండియా జట్టు దుబాయ్ వెళ్లనున్నది. అయితే టీమిండియా ప్లేయర్లతో కుటుంబాలు వెళ్లేందుకు అనుమతించలేదు. ఫిబ్రవరి 20వ తేదీన బంగ్లాదేశ్‌తో ఇండియా తొలి మ్యాచ్ ఆడనున్నది. ఆ తర్వాత 23వ తేదీన పాకిస్థాన్‌తో తలపడనున్నది. మార్చి 2వ తేదీన కివీస్‌తో మ్యాచ్ ఉంటుంది. రోహిత్ నేతృత్వంలోని భారత జట్టు దుబాయ్‌లో మ్యాచ్‌లు ఆడనున్నది. కానీ టోర్నీకి చెందిన మిగితా మ్యాచ్‌లు అన్నీ పాకిస్థాన్‌లో జరగనున్నాయి. టోర్నమెంట్ డ్యూరేషన్ కేవలం మూడు వారాలు మాత్రమే ఉండడం వల్ల .. ప్లేయర్లతో ఫ్యామిలీ వెళ్లేందుకు బీసీసీఐ అనుమతించడం లేదు. కొత్త పాలసీ ప్రకారం ఒకవేళ విదేశీ టూర్ 45 రోజులు ఉంటే, దాంట్లో రెండు వారాల పాటు ప్లేయర్లతో ఉండేందుకు కుటుంబసభ్యులకు అనుమతి కల్పిస్తారు. ఒకవేళ టూర్ షెడ్యూల్‌లో ఏదైనా మార్పు జరిగితే, అప్పుడు పరిస్థితి మరోలా ఉంటుందని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. ఒకవేళ ఆటగాళ్లు తమ భార్యలు కానీ, పిల్లలు, కానీ భాగస్వామ్యుల్ని తీసుకెళ్లాలనుకుంటే బీసీసీఐ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కానీ కొత్త ట్రావెల్ పాలసీ ప్రకారం ఖర్చులు ప్లేయర్లే భరించాల్సి ఉంటుంది. చాంపియన్స్ ట్రోఫీ కోసం వెళ్లే ఆటగాళ్లు మళ్లీ నెల రోజుల్లోనే తిరిగి రానున్న నేపథ్యంలో.. ప్లేయర్లతో కుటుంబీకులు వెళ్లే ఛాన్సు లేదని బీసీసీఐ చెప్పింది. ఒకవేళ విజిటర్స్ సమయం దాటితే, అప్పుడు అయ్యే ఖర్చులతో బీసీసీకి సంబంధం ఉండదు. ఇక జూలై–ఆగస్టులో ఇంగ్లండ్‌లో జరిగే అయిదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కోసం వెళ్లే ప్లేయర్లతో ఫ్యామిలీ సభ్యుల్ని అనుమతించనున్నట్లు బీసీసీఐ స్పష్టం చేసింది. రెండు వారాల పాటు కుటుంబీకులకు క్రికెటర్లతో స్టే చేసే అవకాశం కల్పించనున్నారు. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు సిరీస్‌లో భారత జట్టు దారుణంగా విఫలం కావడంతో.. కొత్త ట్రావెల్ పాలసీని రూపొందించారు. డ్రెస్సింగ్ రూమ్‌లో ఆటగాళ్ల మధ్య సమన్వయం, క్రమశిక్షణ లోపించినట్లు గుర్తించారు.




## స్టార్క్ ఔట్

**సిడ్నీ:** చాంపియన్స్ ట్రోఫీ ఎదుట ఆస్ట్రేలియాకు మరో ఎదురుదెబ్బ. ఇప్పటికే ఈ ప్రతిష్టాత్మక టోర్నీ నుంచి ఆసీస్ పేస్ వీరులు జోష్ హెజిల్‌వుడ్, పాట్ కమిన్స్, ఆల్‌రౌండర్ మిచెల్ మార్ష్ గాయాల కారణంగా తప్పుకోగా మార్కస్ స్టోయినిస్ రిటైర్మెంట్ ప్రకటించాడు. తాజాగా ఆ జట్టు స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ సైతం టోర్నీకి దూరమయ్యాడు. వ్యక్తిగత కారణాలతో అతడు తప్పుకున్నట్టు క్రికెట్ ఆస్ట్రేలియా బుధవారం తెలిపింది. కాగా చాంపియన్స్ ట్రోఫీలో ఆసీస్‌కు స్టీవ్ స్మిత్ సారథిగా వ్యవహరించనున్నాడు.

## శ్రేయస్ ఆట బాగుంది: బంగర్



"గతంలో శ్రేయస్ అయ్యర్ షార్ట్ పిచ్ బంతిని ఆడటంలో ఇబ్బంది పడ్డాడు. ఇటీవల మాత్రం ప్రతి బంతిని సరిగ్గా అంచనా వేసి ఆడేందుకు ప్రయత్నిస్తున్నాడు. అలాంటి బంతి విసిరినప్పుడు కాస్త వెనక్కి వెళ్లి ఆఫ్‌సైడ్ దిశగా కొట్టిన తీరు అద్భుతం. ఏ బంతినీ వదిలేద్దామని భావించలేదు. గతంలో చేసిన పొరపాట్లను చేయకుండా ఆడాడు. షార్ట్ పిచ్ బంతి వచ్చినప్పుడు లెగ్‌సైడ్ అడుగు వేయకుండా క్రీజ్‌లోనే కాస్త వెనక్కి వెళ్లి ఆడేశాడు. అతడి గేమ్ చాలా బాగుంది. అతడి బాడీ లాంగ్వేజ్ కూడా గతంతో పోలిస్తే మెరుగ్గా అనిపించింది" అని భారత మాజీ కోచ్ సంజయ్ బంగర్ వ్యాఖ్యానించాడు.

# ప్రభాస్ సినిమాలో బాలీవుడ్ సీనియర్ నటుడు



ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో బాలీవుడ్ సీనియర్ నటుడు అనుపమ్ ఖేర్ భాగమయ్యారు. ఈవిషయాన్ని తెలియజేస్తూ తాజాగా ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. "ఇండియన్ చిత్ర పరిశ్రమకు బాహుబలిగా పేరుపొందిన ప్రభాస్‌తో కలిసి నా 544వ ప్రాజెక్ట్ చేయడం ఎంతో సంతోషంగా ఉంది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై టాలెంటెడ్ హను రాఘవపూడి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అద్భుతమైన కథ.. జీవితంలో ఇంతకంటే ఇంకేం కావాలి ఫ్రెండ్స్" అని ఆయన రాసుకొచ్చారు. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. విభిన్నమైన కథ, భారీ బడ్జెట్‌తో సిద్ధమవుతున్న ఈ చిత్రానికి 'ఫౌజీ' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. "మీరు ఇంతవరకూ చూడని కథను చూపిస్తున్నాం. ప్రభాస్ ఉన్నారు కాబట్టి ఎన్ని అంచనాలను అయినా అది అందుకుంటుంది. ఇప్పటివరకూ ఎప్పుడూ చూడని ప్రపంచంలోకి తీసుకువెళుతుంది. 'సీతారామం' తర్వాత దీనిని రాయడానికే సుమారు ఏడాదికి పైగా సమయం పట్టింది. ప్రేక్షకులు తప్పకుండా సర్‌ప్రైజ్ ఫీలవుతారు" అని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో హను రాఘవపూడి తెలిపారు. ప్రభాస్‌కు జంటగా సోషల్‌మీడియా స్టార్ ఇమాన్వీ నటిస్తున్నారు. ఇమాన్విని ఈ సినిమాలోకి ఎంచుకోవడంపై హను గతంలో మాట్లాడారు. "ఇమాన్వీ అందం, ప్రతిభ కలిగిన అమ్మాయి. అందరిలాగానే నేనూ ఆమె డ్యాన్స్ వీడియోలు చూస్తుంటా. ఆమె మంచి భరతనాట్యం డ్యాన్సర్. కళ్లతోనే ఎన్నో హావభావాలను పలికిస్తుంటుంది. అందుకే ఆమెకు ఒక అవకాశం ఇవ్వాలనుకున్నా" అని ఆయన చెప్పారు.

# అలా కానిపక్షంలో ఆ బంధం కొనసాగదు

## భాగస్వామిపై సమంత సందేశాత్మక పోస్ట్

సందేశాత్మక పోస్టులతో పలు విషయాలపై తన అభిప్రాయాలను సోషల్‌మీడియా వేదికగా వ్యక్తపరుస్తున్నారు నటి సమంత. తాజాగా ఆమె జీవిత భాగస్వామిపై ఒక సందేశాత్మక పోస్ట్‌ను పంచుకున్నారు. భాగస్వామిని ఉద్దేశించి జేశెట్టి అనే రచయిత మాట్లాడిన వీడియోను ఆమె ఇన్‌స్టా స్టోరీస్‌లో షేర్ చేశారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే ఏ బంధమైనా ముగిసిపోతుందని అందులో పేర్కొన్నారు. "మీరు అద్భుతమైన భాగస్వామితో మంచి బంధాన్ని కలిగిఉండొచ్చు. నిజమైన ప్రేమకు అది అన్నిరకాల సామర్థ్యాన్ని కలిగిఉంటుంది. కానీ, మీ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మీరు జాగ్రత్తగా చూసుకోకపోతే.. కోరుకున్నవిధంగా భాగస్వామికి కనిపించలేరు. ఉదాహరణకు ఎదుటి వ్యక్తిలో అంతా చక్కగా ఉందని మనం అనుకుంటాం. కానీ, మన మనసు, శరీరం ఎలా ఉందా అనేది మాత్రం గుర్తించం. అలాంటప్పుడు ఏదో సమయంలో ఆ వ్యక్తిని కోల్పోవాల్సిందే" అని అందులోని సారాంశం. ప్రస్తుతం ఇది నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది. సమంత ఇటీవల 'సిటడెల్: హనీ బన్నీ' ప్రాజెక్టుతో అలరించారు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో వచ్చిన ఈ ప్రాజెక్టులో వరుణ్ ధావన్, సమంత జంటగా నటించారు. 80-90ల కాలంలో సమాజంలో మహిళల పరిస్థితి ఏంటనేది అందులో చూపించారు. హనీ పాత్రలో సమంత మెప్పించారు. కుమార్తె నదియాను రక్షించుకొనే తల్లి పాత్రలో కన్పించారు. స్వీయ నిర్మాణంలో 'మా ఇంటి బంగారం' అనే సినిమాను కొన్ని నెలల క్రితం అనౌన్స్ చేశారు. దీంతోపాటు 'రక్త్ బ్రహ్మాండ్' అనే సిరీస్‌లోనూ నటిస్తోంది. మరోవైపు, సమంత ప్రస్తుతం ముంబయిలో ఉన్నారు. శ్రీ సిద్ధి వినాయక దేవాలయాన్ని ఆమె సందర్శించారు. దీనికి సంబంధించిన ఫొటోలను ఇన్‌స్టాలో షేర్ చేశారు.





# 'కన్నప్ప'.. ప్రభాస్, మోహన్‌లాల్ పారితోషికం ఎంతంటే!

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతోన్న చిత్రం 'కన్నప్ప'. వేసవి కానుకగా ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్రంలో ఇండస్ట్రీలోని అగ్రనటీనటులు కీలక పాత్రలు పోషించిన విషయం తెలిసిందే. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో విష్ణు పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఏడు సంవత్సరాల నుంచి ఈ ప్రాజెక్ట్ కోసం పని చేస్తున్నట్లు వెల్లడించారు. సుమారు రూ.140 కోట్లతో ఇది ముస్తాబవుతున్నట్లు చెప్పారు. "ఈ సినిమాలో శివుడి పాత్రలో బాలీవుడ్ హీరో అక్షయ్‌కుమార్ కనిపించనున్నారు. ఈ పాత్ర కోసం ఆయన్ని సంప్రదించినప్పుడు రెండుసార్లు తిరస్కరించారు. తర్వాత వేరే దర్శకుడితో చెప్పించి ఆయన్ని ఒప్పించాం. శివుడి పాత్రకు అక్షయ్ వందశాతం న్యాయం చేశారు. 'ఈ తరానికి మీరే శివుడు' అని అక్షయ్‌తో చెప్పాను. ఇక ఈ చిత్రంలో ప్రభాస్ , మోహన్‌లాల్ కూడా కీలకపాత్రలు పోషించారు. వాళ్లకు ఈ కథ చెప్పగానే అంగీకరించారు. షూటింగ్ ఎప్పుడు ప్రారంభిస్తారని అడిగారు. ఈ సినిమా కోసం వాళ్లిద్దరూ ఒక్క రూపాయి పారితోషికం కూడా తీసుకోలేదు. మోహన్‌బాబు మీద ఉన్న అభిమానంతో ఇందులో నటించారు. మోహన్‌లాల్ దగ్గరకు వెళ్లినప్పుడు పారితోషికం గురించి మీ మేనేజర్‌తో మాట్లాడమంటారా అని అడిగాను. ఆయన నవ్వుతూ.. 'నువ్వు అంత పెద్ద వాడివయ్యావా' అని అన్నారు. ఇక ప్రభాస్ వల్ల నాకు స్నేహంపై నమ్మకం పెరిగింది" అని చెప్పారు. మహాకవి ధూర్జటి రాసిన శ్రీకాళహస్తీశ్వర మహత్యంలోని భక్త కన్నప్ప చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని 'కన్నప్ప' చిత్రాన్ని రూపొందిస్తున్నారు. 'మహాభారత' సిరీస్‌ని రూపొందించిన ముఖేష్‌కుమార్ సింగ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. మోహన్‌బాబు నిర్మాతగా వ్యవహరిస్తుండగా ప్రీతి ముకుందన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. విష్ణు తనయుడు అవ్రామ్ ఈ చిత్రంతో తెరంగేట్రం చేయనున్నాడు. ప్రభాస్ రుద్ర పాత్రలో, కాజల్ పార్వతీదేవి పాత్రలో కనిపించనున్నారు. మోహన్‌లాల్ , శివరాజ్‌కుమార్, ఆర్.శరత్‌కుమార్, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. స్టీఫెన్ దేవస్సే, మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.

# జర్నలిస్టుపై దాడి కేసు..

## సుప్రీంకోర్టులో నటుడు మోహన్‌బాబుకు ఊరట



నటుడు మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. జర్నలిస్టుపై దాడి కేసులో సర్వోన్నత న్యాయస్థానం ఆయనకు తాజాగా ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. గత ఏడాది డిసెంబరు 10న జల్‌పల్లిలోని మోహన్‌బాబు ఇంటి ప్రాంగణంలో.. ఆయనను ప్రశ్నించిన ఒక టీవీ ఛానల్ విలేకరి చేతిలోని మైకు లాక్కొని అతడిపై దాడి చేశారంటూ ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై నమోదైన కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ మోహన్‌బాబు దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు గత ఏడాది డిసెంబరు 23న కొట్టివేసింది. ఈ ఉత్తర్వులను సవాల్‌చేస్తూ ఆయన సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. గాయపడిన జర్నలిస్టుని ఆస్పత్రికి వెళ్లి మోహన్‌బాబు పరామర్శించారని విచారణ సందర్భంగా మోహన్‌బాబు తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. విలేకరికి అవసరమైన ఆర్థిక సాయం కూడా చేస్తామని ఇప్పటికే ప్రకటించినట్టు కోర్టుకు తెలిపారు. సీసీటీవీ ఫుటేజ్ లేకుండా చేసి, ఇంటికి వచ్చిన వారిపై దాడి చేశారని.. విచారణకు కూడా వెళ్లలేదు కదా అని ధర్మాసనం ప్రశ్నించింది. ఆ విధంగా వ్యవహరించలేదని న్యాయవాది తెలిపారు. "ఇది పూర్తిగా ఇక కుటుంబానికి సంబంధించిన విషయం. వారికి రెండు రాష్ట్రాల్లో ఉన్న ఆస్తుల వ్యవహారం. కుమారుడు, తండ్రికి మధ్య ఉన్న కుటుంబ వివాదం తప్ప బయట ప్రపంచానికి ఏమాత్రం సంబంధం లేదు. ఒక యూనివర్సిటీ, విద్యా సంస్థలకు సంబంధించి తప్ప మరేమీ లేదు" అని న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. గాయపడిన జర్నలిస్టు ఎలా ఉన్నారని ధర్మాసనం అడిగింది. విలేకరి తరఫు న్యాయవాది పరిస్థితిని వివరించారు. వాదనలు విన్న అత్యున్నత న్యాయస్థానం.. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

# అతడు నన్ను ఎంతో వేధించాడు : ఐశ్వర్య రాజేష్



దక్షిణాది చిత్రపరిశ్రమలో కథానాయికగా మంచి గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ ఐశ్వర్య రాజేష్. అచ్చ తెలుగు అమ్మాయి అయినప్పటికీ కోలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ డమ్ సంపాదించుకున్న ముద్దుగుమ్మ. ఇప్పుడు సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో తెలుగులో భారీ విజయాన్ని అందుకుంది. డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో విక్టరీ వెంకటేశ్ హీరోగా నటించిన సంగతి తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఐశ్వర్య తన సినీ కెరీర్ గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. తన తల్లి నుంచి తాను ఎంతో స్ఫూర్తి పొందానని తెలిపింది. చిన్నతనంలోనే తన తండ్రి చనిపోయారని.. దీంతో అమ్మ ఒక్కరే ఎంతో కష్టపడి తమను పెంచిందని.. ఈ ప్రయాణంలో ఆమె మానసికంగా ఎన్నో ఇబ్బందులు పడిందని తెలిపింది. చిన్న వయసులోనే పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేశానని.. ఆ తర్వాత సినీరంగంలోకి అడుగుపెట్టినట్లు చెప్పుకొచ్చింది. రిలేషన్ షిప్ గురించి మాట్లాడుతూ.. లవ్ కంటే కూడా బ్రేకప్ అయినప్పుడు వచ్చే బాధ అంటే భయం. ప్రేమించే సమయం కంటే అది మిగిల్చిన బాధ నుంచి బయటకు రావడానికే ఎక్కువ సమయం తీసుకుంటాను. గతంలోనూ నేను రిలేషన్ లో ఉన్నానని తెలిపింది. సినిమాల్లోకి వచ్చిన కొత్తలో ఓ వ్యక్తిని ప్రేమించానని.. అతడు తనను ఎంతో వేధించాడని.. అంతకంటే ముందు కూడా అలాంటి ప్రేమనే చూశానని.. రిలేషన్ షిప్ లో ఎందుకు ఇలా జరుగుతుందని భయపడ్డానని.. ప్రస్తుతానికి ఎంతో సంతోషంగా ఉన్నట్లు చెప్పుకొచ్చింది.

# బ్యాగ్రౌండ్ లేకున్నా... తనదైన శైలిలో సినిమాలు...



ఎలాంటి ఫిల్మ్ బ్యాగ్రౌండ్ లేకుండానే సినిమాల్లోకి అడుగుపెట్టి సహజ నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. తెలుగుతోపాటు తమిళంలోనూ వరుస ఆఫర్స్ అందుకుంది. ఇప్పటివరకు ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించింది. ఇటీవలే భారీ బడ్జెట్ పాన్ ఇండియా సినిమాలోనూ కీలకపాత్ర పోషించింది. ఎలాంటి పాత్రలోనైనా అవలీలగా జీవించే అందమైన హీరోయిన్. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా..? తనే హీరోయిన్ అంజలి. ఏపీకి చెందిన ఈ అమ్మాయి.. జీవా నటించిన దేర్ సినిమాతో తెరంగేట్రం చేసింది. అంజలి.. అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది. ఆ తర్వాత అనేక చిత్రాల్లో నటించింది. గ్లామర్ షోలు కాకుండా నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాలను ఎంపిక చేసుకుంటూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది.



# పవన్ కల్యాణ్ నుంచి ఆ లక్షణం నేర్చుకోవాలి - నిధి అగర్వాల్

'హరిహర వీరమల్లు', 'ది రాజాసాబ్'తో ఈ ఏడాది ప్రేక్షకులకు వినోదాన్ని అందించనున్నారు నటి నిధి అగర్వాల్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె తన అప్‌కమింగ్ సినిమాల గురించి మాట్లాడారు. పవన్‌కల్యాణ్, ప్రభాస్‌లతో వర్క్ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. 2022లో విరామం తీసుకోవడానికి కారణాన్ని నిధి వివరించారు. "నేను స్టార్ కిడ్‌ని కాదు. అలాగే నాకు సినిమా నేపథ్యం కూడా లేదు. నేను నటిగా మొదటిస్థానంలో ఉండడమే పెద్ద విషయం. సినిమాల్లో అవకాశాలు రావడమే నాకు విజయంతో సమానం. ఎక్కువ సినిమాలు చేయాలని అందరికీ ఉంటుంది. కానీ, నేను మాత్రం నమ్మకం ఉన్న కథలనే ఎంచుకుంటాను. అలాంటివాటిపై మాత్రమే దృష్టిపెడతాను. నేనేం హీరోను కాదు.. వరుసగా కమర్షియల్ సినిమాలు చేయడానికి. ఒకవేళ నేను వరుస సినిమాలు చేసినా నన్ను అలాంటి స్క్రిప్ట్‌లు ఎంచుకున్నందుకు విమర్శిస్తారు. అందుకే గొప్ప కథలను మాత్రమే ఎంచుకుంటున్నాను" అని చెప్పారు. తన అప్‌కమింగ్ సినిమాల గురించి మాట్లాడిన నిధి.."హరిహర వీరమల్లు'లో నా పాత్ర ఇప్పటివరకు నేను చేసిన వాటిల్లో అత్యుత్తమమైనది. ఆ పాత్ర కోసం గుర్రపు స్వారీ, క్లాసికల్ డ్యాన్స్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నా. కథక్ నేర్చుకున్నాను. నా కల నిజమైంది. అదృష్టవంతురాలిననిపించింది. అలాగే హారర్ సినిమాలంటే గతంలో భయం ఉండేది. అందుకే 'ది రాజా సాబ్' చేయాలనుకున్నాను. ఆ చిత్ర బృందమంతా ఫన్నీగా ఉంటుంది. సెట్‌లో స్క్రిప్ట్ చదువుతున్నప్పుడు కూడా అందరం నవ్వుతూనే ఉన్నాం" అని అన్నారు. పవన్ కల్యాణ్, ప్రభాస్‌లు తనను ఎంతో ప్రోత్సహించారని నిధి తెలిపారు. "పవన్ సెట్స్‌లో ఉన్నప్పుడు ఎంతో ఏకాగ్రతతో ఉంటారు. యాక్షన్ చెప్పగానే పూర్తిగా లీనమవుతారు. చుట్టూ ఏం జరుగుతున్నా పట్టించుకోరు. తన సన్నివేశంపై మాత్రమే దృష్టిపెడతారు. ఈ లక్షణాన్ని నేను కూడా అలవాటు చేసుకోవాలి. ఇక ప్రభాస్ ఎప్పుడూ ఫన్నీగా ఉంటారు. ఈ రెండు సినిమాలు ప్రేక్షకుల ముందుకు ఎప్పుడు వస్తాయా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నా" అని చెప్పారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463